www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 112 శనివారం, సెప్టెంబర్ 05, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

# పర్యటన

● పలు అభివృద్ధి పనులు పరిశీలించిన సీఎం రేవంత్ ● హకీంపేట్ ఎడ్యుకేషన్ పనులపై ముఖ్యమంత్రి ఆరా



**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** కొడంగల్‌ను అభివృద్ధి బాట పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ దిశగా ముందుకెళు న్నారు. అధికారులతో నిరంతర పర్యవేక్షణతోపాటు సీఎం సైతం వరుస పర్యటనలతో పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. మొదట నారాయణపేట జిల్లా మద్దూరు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాలను పరిశీలించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అక్కడి నుంచి సాం?ఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నిర్మాణం పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మద్దూరులోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం తన సొంత డబ్బులతో భూమిని సీఎం కొనుగోలు చేశారు. మిగతా2లో...

## విద్యార్థులను తీర్చిదిద్దడంలో

# టీచర్లదే కీలకపాత్ర

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 4 :** విద్యా ర్థులకు సరైన మార్గనిర్దేశం చేస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆమె శుక్రవారం శు భాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల మార్గనిర్దేశం, మెంటార్‌షిప్ ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారి వ్యక్తిత్వ వికాసానికి బలమైన మిగతా2లో...

## 6న ఎర్రవల్లిలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష భేటీ

- పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సమావేశం




## కేసీఆర్ చాలా మంచోడు.. హుందాగా

# రిసీవ్ చేసుకునేవారు

- కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** మంత్రివర్గం నుంచి బర్తరఫ్‌కు గురైన కొండా సురేఖ వరుస ఇంటర్వ్యూలతో కాంగ్రెస్ సర్కార్‌పై, పార్టీ అంతర్గత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రముఖ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆమె ప్రశంసల వర్షం కురిపించడం... ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్న సమయంలో కేసీఆర్ వ్యవహారశైలి ఎలా ఉండేదన్న ప్రశ్నకు సురేఖ స్పందిస్తూ... "కేసీఆర్ గారు చాలా మంచి వ్యక్తి. తమను ఎప్పుడు కలిసినా ఎంతో గౌరవంగా, హుందాగా రిసీవ్ చేసుకునేవారు" అని కొనియా డారు. బీఆర్ఎస్ పార్టీలో మిగతా2లో...

## హద్దులు దాటితే ఎవరిపైనైనా

# చర్యలు తప్పవు

- సురేఖ తొలగింపుపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్






## కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఆహ్వానం

- లక్సెంబర్గ్ వెంచర్ డేస్-2026లో కీలకోపన్యాసానికి పిలుపు

**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వేదిక నుంచి ఆహ్వానం అందింది. యూరప్‌లో స్టార్టప్‌లు, వెంచర్ క్యాపిటల్, పెట్టుబడుల రంగాలకు సంబంధించిన ప్రముఖ మిగతా2లో...

## జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం

# విజయవంతం

జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 4 :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ-ఇస్రో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఇస్రో ప్రయోగించిన జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయ వంతమైంది. దేశంలోనే తొలిసారి జియో-ఆర్బిట్ కోసం ఉద్దేశించిన అత్యాధునిక ఎర్త్ అబ్జర్వేషన్ ఉపగ్రహం జూరా-05ను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో రియల్ టైమ్ ఇమేజరీ అందించడంలో ఈ ఉపగ్రహం ఎంతో కీలకం కానుంది. రెండో లాంచ్ ప్యాడ్ నుంచి వేకువ జామున 2గంటల 55నిమిషాలకు జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ అత్యాధునిక భూ పరిశీలన ఉపగ్రహం జూరా-05ను నింగిలోకి మోసుకెళ్లింది. సబ్-జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. సుమారు 8నెలల విరామం తర్వాత ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. జీఎస్ఎల్వీ సిరీస్‌లో ఇది 19వ రాకెట్ ప్రయోగం. 2,268 కిలోల మిగతా2లో...

# ఢిల్లీలో కుండపోత వర్షం

● జలమయమైన విమానాశ్రయం ● విమాన సేవలకు తీవ్ర అంతరాయం




## కొండా సురేఖను

# తొలగించారు..

- పొంగులేటి సంగతి ఏమిటి?:

- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు



# జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

బరువు ఉన్న -05 ఉపగ్రహం సరిహద్దు ప్రాంతాలను వేగంగా, స్పష్టంగా కెమెరాలతో పరిశీలించనుంది. తుపానులు వరదలు, భూకంపాలను నిమిషాల వ్యవధిలోనే గుర్తించనుంది. ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలను జారీ చేయనుంది. పంటల ఆరోగ్యం, భూ వినియోగంలో మార్పులను పరిశీలించనుంది. దేశ రక్షణరంగంలో ఈ ఉపగ్రహం కీలకం కానుంది. సరిహద్దుల సమాచారాన్ని రియల్ టైమ్‌లో సేకరించనుంది. వరుసగా ఎదురైన వైఫల్యాల తర్వాత ఇస్రో సాధించిన ఈ విజయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటివరకు చేపట్టిన 18 ప్రయోగాల్లో ఈ రాకెట్ 6సార్లు పూర్తిస్థాయి విజయాన్ని నమోదుచేయలేకపోయింది. 2021లో మిషన్ ప్రయోగం 307సెకన్ల తర్వాత క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్‌లో తలెత్తిన సాంకేతిక లోపంతో విఫలమైంది. దానికి ప్రత్యామ్నాయంగా ఈ మిషన్‌ను విజయవంతంగా చేపట్టారు. అంతకుముందు ఈ ఏడాది జనవరి 12న 16ఉపగ్రహాలతో ప్రయోగించిన రాకెట్ కీలకమైన మూడోదశలో తలెత్తిన లోపం కారణంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరలేకపోయింది. 2025 మే నెలలో చేసిన గ్రూూఎ-జ 61 ప్రయోగం కూడా మోటార్ కేస్‌లో ప్రెజర్ సమస్యల వల్ల సక్సెస్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇస్రో సుదీర్ఘ విరామం తర్వాత జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం చేసింది. మరోవైపు ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎ.నారాయణన్ వెల్లడించారు. దీనికోసం వివిధ పరిశ్రమలు, ఇతర సంస్థలతో కలిసి ఇస్రో బృందం అత్యంత ప్రణాళికాబద్ధంగా, ముమ్మరంగా పనిచేస్తోందని తెలిపారు. ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టాక ఇస్రో ఛైర్మన్ శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈఓఎస్-05 ప్రయోగం ద్వారా ఇస్రో తొలి విజయాన్ని నమోదు చేసిందని పేర్కొన్న ఆయన, కష్టానికి దక్కే ప్రతిఫలం మరింత కష్టపడటమేనని ఉద్ఘాటించారు. దేశ బహుళ అవసరాల నిమిత్తం భూమిని నిశితంగా పరిశీలించేందుకు 36,000 కి.మీ.లు జియో సింక్రనస్ ప్లాట్‌ఫారమ్‌లో ఉంచుతున్న మొట్టమొదటి ఉపగ్రహం ఇదే కావడం విశేషమని అన్నారు. జీఎస్ ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' వేదికగా ఇస్రో బృందానికి అభినందనలు తెలిపారు. 'అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన మరో అతిపెద్ద పేలోడ్ ఇది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారతదేశ అంతరిక్ష సామర్థ్యాలు సరికొత్త శిఖరాలకు చేరుకుంటున్నాయి. ప్రపంచ అంతరిక్ష శక్తిగా మన దేశం బలపడుతోంది' అని ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అదే స్థలంలో ఇప్పుడు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నారు. ఆనాడు ముందు కొచ్చి భూములు ఇచ్చిన రైతులను గుర్తించి ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. దౌలతాబాద్ మండలం గోకఫసల్వాడ్ చేరుకున్న సీఎం నిర్మాణంలో ఉన్న బీసీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులపై అధికారులను ఆరా తీశారు. అనంతరం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట్‌లో ఎడ్యుకేషన్ హబ్‌కు సీఎం వెళ్లారు. ఒక్కో ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై ఆరా తీశారు. యంగ్ ఇండియా స్కూల్, ప్రభుత్వ మెడికల్ నర్సింగ్ స్కూల్ ఫిజియో థెరపీ, పారామెడికల్ కాలేజీల నిర్మాణాల వద్ద కలియ తిరుగుతూ వివరాలు తెలుసుకున్నారు. వర్షాల సమయంలో నీరు నిలవకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్?ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి ల్యాండ్ స్కేపింగ్ పనులకు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. 430 పడకల ఆస్పత్రి పనులపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సమన్వయంతో పనులు చేయించాలని నాణ్యత, సాంకేతిక అంశాలు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలని ల్యాండ్ స్కేపింగ్ పనులకు వాడాలని సీఎం సూచించారు. అనంతరం కొండగల్ నియోజవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో పర్యటనల అనంతరం రోడ్డు మార్గాన కొడంగల్ నివాసానికి చేరుకుని రాత్రికి అక్కడే సీఎం బస చేయనున్నారు. రేపు కొడంగల్‌లో ప్రభుత్వాసుపత్రి ఆర్? అండ్ బీ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో

# హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవు

**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** తెలం గాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగి ంచడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ నిర్ణయం బాధ కలిగించేదే అయినా, పార్టీ క్రమశిక్షణే అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకుం టుందని తేల్చిచెప్పారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖ కుమార్తె సుస్మిత పార్టీపై చేసిన తీవ్ర వ్యాఖ్యలను సురేఖ వెంటనే ఖండించకపోవడాన్ని ఏఐసీసీ చాలా తీవ్రంగా పరిగణించిందని మహేశ్ గౌడ్ తెలిపారు.

ఆమె వైఖరి అభ్యంతరకరంగా ఉం దని, అందుకే క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధా రంగా అధిష్ఠానం ఈ చర్యలు తీసుకుందని వివరిం చారు. పార్టీలో ఏవైనా సమస్యలు ఉంటే చర్చించడానికి పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్, ప్రధాన కార్యదర్శి వంటి అనేక అంతర్గత వేదికలు ఉన్నాయని గుర్తుచేశారు.

వాటిని కాదని బహిరంగంగా మీడియాతో మాట్లాడటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. "కాంగ్రెస్ పార్టీలో ఏ నాయకుడైనా మాట్లాడేటప్పుడు హద్దులు దాటితే చర్యలు తప్పవు" అని ఆయన అన్నారు. అయితే, కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆమె పార్టీలో ఉంటే భవిష్యత్తులో తప్పకుండా అవకాశాలు లభిస్తా యని సూచనప్రాయంగా చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎవరినీ రాజకీయంగా బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరం లేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పార్టీ బీసీలకు ప్రాధాన్యత ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా ఉన్న కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.



# కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమం లక్సెంబర్గ్ వెంచర్ డేస్-2026లో కీలకోపన్యాసం చేయాలని నిర్వాహకులు కేటీఆర్‌ను ఆహ్వానించారు. లక్సెంబర్గ్‌లో అక్టోబర్ 14, 15 తేదీల్లో జరిగే ఈ కార్యక్రమానికి తరఫున ఆహ్వానం అందింది. ఆసియా, యూరప్ దేశాల్లో పెట్టుబడుల విధానాలు ఎలా భిన్నంగా ఉంటాయి? పెట్టుబడిదారుల రిస్క్ తీసుకునే ధోరణి, స్టార్టప్ వ్యవస్థాపకుల అంచనాలు, పెట్టుబడి అవకాశాలు, అంతర్జాతీయ భాగస్వామ్యం వంటి అంశాలపై ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక సెషన్‌లో కేటీఆర్ మాట్లాడాలని నిర్వాహకులు కోరారు. భారత్‌ను అంతర్జాతీయ పెట్టుబడి, ఆవిష్కరణ వ్యవస్థలతో అనుసంధానించడంలో కేటీఆర్‌కు ఉన్న అనుభవం యూరప్‌లోని పెట్టుబడిదారులు, స్టార్టప్ వ్యవస్థాపకులకు ఉపయోగపడుతుందని తమ ఆహ్వానంలో నిర్వాహకులు పేర్కొన్నారు. భారత్, ఇతర అంతర్జాతీయ మార్కెట్ల మధ్య పెట్టుబడి సంబంధాలను పెంపొందించడంలో ఆయన దృక్పథం కీలకమని వారు అభిప్రాయపడ్డారు. యూరప్‌లోని ప్రముఖ పెట్టుబడిదారులు, వెంచర్ క్యాపిటల్ సంస్థలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, విధాన నిర్ణేతలు పాల్గొనే ఈ కార్యక్రమం స్టార్టప్ ఫైనాన్సింగ్, వ్యాపార వృద్ధిపై ప్రధానంగా దృష్టి సారిస్తుంది. గత ఏడాది జరిగిన లక్సెంబర్గ్ వెంచర్ డేస్‌కు 28 దేశాల నుంచి 3,400 మంది ప్రతినిధులు హాజరయ్యారు. వారిలో 300 మందికిపైగా పెట్టుబడిదారులు, 110 వెంచర్ క్యాపిటల్ ఫండ్ల ప్రతినిధులు ఉన్నారు యూరప్‌కు చెందిన పలు ప్రముఖ వెంచర్ క్యాపిటల్ సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి.

# తెలంగాణలో కొత్తగా చేయూత పింఛన్లు

• ఈ నెల 15 వరకు దరఖాస్తులు స్వీకరణ



**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్ల దరఖాస్తులకు సంబంధించి మరో కీలక నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు సమయంలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో లేకపోయినా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు క్లారిటీ ఇచ్చారు. ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుల పరిశీలన సమయంలో మాత్రం కచ్చితంగా సమర్పించాలని సూచించారు. గీత కార్మికులకు ఆబ్కారీశాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధ్రువీకరణ పత్రం లేకున్నా ఆధార్, రేషన్‌కార్డులతో దరఖాస్తు చేసుకోవచ్చు.ఒంటరి మహిళలకు తహసీల్దారు ధ్రువీకరణ పత్రం కావాలి.. దివ్యాంగులకు సదరం, యూడీఐడీ, చేనేత కార్మికులకు సంబంధిత శాఖ ఏడీ ధ్రువీకరణ పత్రం ఉండాలి. దరఖాస్తు సమయంలో ఈ ధ్రువీకరణ పత్రం లేకపోయినా పర్లేదని.. పరిశీలన సమయంలో మాత్రం సమర్పించాలని సూచించారు. గతంలో పింఛన్లు వచ్చి, ఆ తర్వాత ఆయా కారణాలతో ఆగిపోయిన వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని క్లారిటీ ఇచ్చారు. పరిశీలన సమయంలో మాత్రం ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్ల దరఖాస్తుల గడువును కూడా పొడిగించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి జులై 31తోనే గడువు ముగిసింది.. కానీ సెప్టెంబర్ 15 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు చేయని చాలామంది ఉన్నారు.. వారి అభ్యర్థన మేరకు గడువు పొడిగించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 2.50 లక్షల మందికి కొత్త పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించింది. చేయూత పథకం కింద కొత్త సామాజిక పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆగస్టు 9వ తేదీ నుంచి 5 కేటగిరిల్లో దరఖాస్తులు తీసుకుంటున్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి ఎంపిక ప్రక్రియను పంచాయతీ కార్యదర్శులు, పట్టణాలు, నగరాల్లో బిల్ కలెక్టర్లు నిర్వహిస్తారు. రాష్ట్రంలో చేయూత పథకం కింద కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఆగస్టు 30 వరకు మొత్తం 4.34 లక్షల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరిలో అత్యధికంగా 2.64 లక్షల మంది వితంతువుల నుంచి దరఖాస్తులు వచ్చాయి. అయితే ప్రభుత్వం గడువు పెంచడంతో మరో 50వేలకుపైగా దరఖాస్తులు వస్తాయని అచంనా వేస్తున్నారు,

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్లదే కీలకపాత్ర

(మొదటి పేజీ తరువాయి)

పునాది వేయవచ్చని రాష్ట్రపతి పేర్కొన్నారు. అంకితభావంతో, శ్రద్ధతో పనిచేసే ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థిలోని ప్రత్యేక సామర్థ్యాన్ని గుర్తించి, వారిలో స్ఫూర్తిని నింపడంతో పాటు అత్యుత్తమ ప్రతిభను కనబరిచేలా ప్రోత్సహించగలరని ఆమె అన్నారు.ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తమ జ్ఞానాన్ని నవీకరించుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించాలని, వినూత్న బోధనా పద్ధతులను అనుసరించాలని ముర్ము సూచించారు. విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు ప్రశ్నించే, విషయాలను లోతుగా తెలుసుకోవాలనే ఆసక్తిని ప్రోత్సహించడం ఎంతో ముఖ్యమని ఆమె చెప్పారు. భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఏటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు.

# ఢిల్లీలో కుండపోత వర్షం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 4** దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం భారీ వర్షం ముంచెత్తింది. ఈ కుండపోత వర్షం కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జలమయమైంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, పలు విమానాలను ఇతర నగరాలకు దారి మళ్లించారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఢిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలోని పలు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ ప్రభావంతో మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 గంటల మధ్యలో దాదాపు తొమ్మిది విమానాలను దారి మళ్లించారు. వీటిలో నాలుగు విమానాలను జైపూర్‌కు, మరో నాలుగు లక్నోకు, ఒకటి అహ్మదాబాద్‌కు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24 డేటా ప్రకారం, 400కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ విమానాశ్రయంలో రోజుకు 1,300కు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ విమాన సర్వీసులపై ప్రభావం పడిందని ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు వేర్వేరుగా ప్రకటించాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నెమ్మదిగా ప్రయాణం సాగుతున్నందున, ప్రయాణానికి అదనపు సమయం కేటాయించుకోవాలని ఇండిగో కోరింది. ఎయిర్‌పోర్ట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడిందని, తాజా సమాచారం కోసం ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ యాజమాన్యం విజ్ఞప్తి (జీఎంఆర్) చేసింది. నీటిని తొలగించడానికి తమ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తీవ్ర వర్షపాతం నమోదవుతుందని హెచ్చరించింది. ఈ ఆకస్మిక పరిణామంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# కొండా సురేఖను తొలగించారు

**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :**తనను వ్యక్తిగతంగా విమర్శించారనే కారణంతోనే కొండా సురేఖను సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. సురేఖపై చర్యలు తీసుకున్న రేవంత్... 22ఏ నిషేధిత భూముల పేరిట రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను, రైతులను పట్టి పీడిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి, పొంగులేటికి మధ్య ఉన్న రహస్య ఒప్పందం ఏమిటో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేదల పట్టా భూములను ఆదరాబాదరాగా నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే... కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని హరీశ్ రావు ధ్వజమె త్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ పరిధిలోనే ఉందని, తన ఇల్లు జాబితాలో పడగానే రాత్రికి రాత్రే ఆంక్షలు తొలగించుకున్న రేవంత్ రెడ్డి... పేద ప్రజల భూములకు వచ్చేసరికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క కాగజ్‌నగర్‌లోనే ఏకంగా 42,867 ఎకరాల రైతుల పట్టా భూములను 22ఏ జాబితాలో బందీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిషేధిత జాబితా లోని పేదల భూ ములను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. భూ సమ స్యలపై ప్రశ్ని స్తున్న రైతులను కబ్జాదారులు అని సంబోధిస్తూ అవ మానించిన రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భూములు 22ఏ జాబితాలోకి వెళ్లడంతో బ్యాం కు లు రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నాయని మండిపడ్డారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా లేక కబ్జాల రాజ్యమా అని నిలదీశారు.

# 6న ఎర్రవల్లిలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష భేటీ

• పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సమావేశం

**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :**07 నుంచి రాష్ట్ర శాసన సభ సమావేశాలు ప్రారంభం కానున్ననేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష సమావేశం నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 06 న ఎర్రవల్లి నివాసంలో మధ్యాహ్నం 1 గంటకు లంచ్ అనంతరం 2 గంటలకు పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులతో కూడిన సంయుక్త సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి హాజరుకావాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశా నిర్దేశం చేయనున్నారు.

# కేసీఆర్ చాలా మంచోడు.. హుందాగా రిసీవ్ చేసుకునేవారు

(మొదటి పేజీ తరువాయి)

పనిచేసినన్ని రోజులు కేసీఆర్‌తో తమకు ఎలాంటి విభేదాలు రాలేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం అడిగిన వెంటనే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. నాడు కొండా మురళికి ఎమ్మెల్సీ పీఠం దక్కకుండా పార్టీలోని కడియం శ్రీహరి వంటి కొందరు సీనియర్ నేతలు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, కానీ కేసీఆర్ స్వయంగా జోక్యం చేసుకుని మిగిలిన వారి నామినేషన్లను ఉపసంహరింపజేసి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చూశారని వెల్లడించారు. కాంగ్రెస్ నుంచి తీవ్ర అసంతృప్తితో, బర్తరఫ్ వేటుతో బయటకు వచ్చిన కొండా సురేఖ.. కేసీఆర్ పాలనను, ఆయన వ్యక్తిత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తడం వెనుక రాజకీయ ప్రాధాన్యత ఉందనే విశ్లేషణలు మొదలయ్యాయి. కేసీఆర్‌పై సురేఖ చేసిన సానుకూల వ్యాఖ్యల నేపథ్యంలో కొండా దంపతులు కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి... బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందా? అనే ప్రచారం జోరందుకుంది.

# జుక్కల్ చౌరస్తా వద్ద బస్సు ప్రమాదం

**జుక్కల్,సెప్టెంబర్ 4 :** జుక్కల్ చౌరస్తాలో వద్ద బస్సు ప్రమాదానికి గురైతంది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ మృతి చెందగా, మరో 12 మంది గాయపడ్డారు. ప్రమాద సమా చారం అందుకున్న వెంటనే జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసు కున్నారు. గాయపడిన వారిలో ఒకరికి తలకు తీవ్ర గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన క్షతగాత్రులకు బిచ్కుంద ఆసు పత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధి కారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన సినీ నటుడు మురళీధర్ గౌడ్







**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4 (పీపుల్స్ న్యూస్)**
మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను మంగళవారం సినీ నటుడు మురళీధర్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ చాలా సంవత్సరాల నుండి రామప్ప దేవాలయానికి వద్దాం అనుకున్న నేటితో ఆ కల నెరవేరిందని ఇక్కడ శిల్పకళా చాలా బాగుందని అని కోనియాడారు. అనంతరం రామప్ప చెరువు సందర్శించి బోటింగ్ చేశారు. కాగ మురళీధర్ గౌడ్ బలగం రంగస్థలం డీజే టిల్లు పుష్ప 2 కొరియన్ కనకరాజు సంక్రాంతికి వస్తున్నాం భగవద్ కేసరి మ్యాడ్ వంటి తదితర సినిమాల్లో నటించారు. వారి వెంట ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ టూరిస్ట్ పోలీసులు అరుణ్ కుమార్, భద్రు, శ్రీకాంత్ దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

# వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పగించిన జీడిమెట్ల పోలీసులు




**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 4 (పీపుల్స్ న్యూస్)**
కుటుంబ సమస్యల కారణంగా ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా బయటకు వచ్చిన 80 ఏళ్ల వృద్ధురాలిని జీడిమెట్ల పోలీసులు గుర్తించి క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. జగద్గిరిగుట్ట దేవమ్మ బస్తాకు చెందిన చంద్రమ్మ (80), నరహరి భార్య, జీడిమెట్ల ప్రాంతంలో తిరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు ఆమెను స్టేషన్‌కు తీసుకువచ్చి వివరాలు సేకరించారు. అనంతరం కుటుంబ సభ్యులను గుర్తించి, ఆమె కుమారుడు ఆలీ యాదగిరికి క్షేమంగా అప్పగించారు. తల్లి సురక్షితంగా తిరిగి ఇంటికి చేరడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమితి భారీ సమావేశం

- ఈ నెల 6న ఎన్టీపీసీ మయూరి హోటల్లో నిర్వహణ
- హాజరుకానున్న రాష్ట్ర నాయకులు తోడేటి శంకర్ గౌడ్, సిల్లా శంకర్
- ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల ఉద్యమకారులు రావాలని పిలుపు




తెలంగాణ ఉద్యమకారుల సమితి (టీయూఎస్) ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల ఉద్యమకారుల విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 6న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రామగుండం ఎన్టీపీసీ--ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్డులోని మయూరి హోటల్లో ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ భారీ సమావేశం ప్రారంభం కానుంది. ఉద్యమకారుల సమస్యలు, ప్రభుత్వ పెండింగ్ హామీలు, అందాల్సిన ప్రయోజనాలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించనున్నారు. ఈ కార్యక్రమానికి టీయూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిల్లా శంకర్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అను మూల కళావతి, రాష్ట్ర కార్యదర్శి తోడేటి స్వరూప తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... ఉద్యమకారుల హక్కుల సాధనకు ఐక్య పోరాటమే శరణ్యమని, ఈ సమావేశం భవిష్యత్ ఉద్యమ దిశా నిర్దేశానికి కీలకంగా మారనుందని పేర్కొన్నారు. రామగుండం, మంచిర్యాల, మంథని, పెద్దపల్లి, ఆసిఫాబాద్, సిర్పూర్ కాగజ్‌నగర్, బెల్లంపల్లి నియోజకవర్గాల పరిధిలోని తెలంగాణ ఉద్యమకారులందరూ విశేష సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బూటకపు హామీలు.. అమలుకాని ఆరు గ్యారంటీలపై బీఆర్ఎస్ పోరుబాట

- బాలానగర్‌లో మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన....
- హామీలను అమలు చేయాలి.. దళితబంధును పునరుద్ధరించాలని బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



**బాలానగర్ సెప్టెంబర్ 05 ( పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాలానగర్ డివిజన్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. బాలానగర్ కమాన్ నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాదయాత్రగా బయలుదేరారు. ఆరు గ్యారంటీలు అమలు చేయాలి.. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి" అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతరం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుంచి పాదయాత్రగా వినాయక్‌నగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్దకు చేరుకుని ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

**-- దళితబంధుపై కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపణ....**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళిత కుటుంబాల ఆర్థికాభివృద్ధి కోసం దళితబంధు పథకం ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళిత బంధు కింద రూ.12 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాన్ని కొనసాగించకుండా దళితులను మోసం చేసిందని విమర్శించారు. దళితుల అభ్యున్నతి కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను నిలిపివేయడం వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆయన ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కేవలం ఎన్నికల సమయంలో చెప్పే మాటలుగా కాకుండా, ఆచరణలో పెట్టాలని డిమాండ్ చేశారు.

**-- ఆరు గ్యారంటీలపై బీఆర్ఎస్ నేతల ప్రశ్నలు.......**

మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులు, బీడీ కార్మికులకు రూ.4,000 నెలవారీ పింఛన్, దివ్యాంగులకు రూ.6,000 పింఛన్, కళ్యాణలక్ష్మి--షాదీముబారక్ పథకాల కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, కళాశాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక హామీలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిందని నాయకులు గుర్తుచేశారు. అయితే ప్రభుత్వం ఏర్పడి సుమారు వెయ్యి రోజుల పాలన పూర్తవుతున్నా హామీల్లో అనేకం పూర్తిస్థాయిలో అమలు కాలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**-- ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం.......**

ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయడంతో పాటు దళితబంధు సహా సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ఎన్నికల హామీల అమలు కోసం బీఆర్ఎస్ ప్రజల తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దళిత సంఘాల నాయకులు, నాయీబ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు, 22ఏ బాధితులు, స్థానిక ప్రజలు, వివిధ కాలనీలు, బస్తీల అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బాలానగర్‌లో సాగిన ఈ పోరుబాట కార్యక్రమంతో స్థానికంగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఎన్నికల హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి.

# శ్రీకృష్ణుడు--గోపిక వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు









**రామగుండం ఎన్టీపీసీ, సెప్టెంబర్ 4 (పీపుల్స్ న్యూస్)**
శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శాలపల్లికి చెందిన పాప గౌడ్ తన మనవడిని శ్రీకృష్ణుడి వేషధారణలో, మనవరాలిని గోపిక వేషధారణలో అలంకరించారు. చిన్నారుల అందమైన వేషధారణ స్థానికులను, బంధుమిత్రులను విశేషంగా ఆకట్టుకుని పలువురికి కన్నుల పండువగా నిలిచింది. శ్రీకృష్ణుడి వేషంలో మనవడు మురళీధరుడిగా, గోపిక వేషంలో మనవరాలు సంప్రదాయ అలంకరణతో కనిపించి అందరినీ మంత్రముగ్ధులను చేశారు. జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్నారులను ఈ విధంగా అలంకరించడం ఆనందాన్ని, ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు. కుటుంబ సభ్యులు చిన్నారుల ఫొటోలను తీసుకుని ఈ మధుర క్షణాలను ఆనందంగా ఆస్వాదించారు.

# విద్యుత్ తీగలకు అడ్డుగా చెట్ల కొమ్మలు.. విద్యుత్‌శాఖ 'ట్రీ ట్రిమ్మింగ్' డ్రైవ్

- ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక చర్యలు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చర్యలు



**బాలానగర్ సెప్టెంబర్ 05 ( పీపుల్స్ న్యూస్)**
విద్యుత్ తీగలకు అడ్డుగా పెరిగిన చెట్ల కొమ్మలతో ఏర్పడే ప్రమాదాలను నివారించేందుకు విద్యుత్‌శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో ప్రాంతంలోని బోజాయి కళ్యాణ మండపం సమీపంలో, భైరవ ఆలయం పరిసరాల్లో విద్యుత్ తీగలను ఆనుకుని ప్రమాదకరంగా పెరిగిన చెట్ల కొమ్మలను సిబ్బంది తొలగించారు. విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగలడం వల్ల తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో పాటు, షార్ట్‌సర్క్యూట్, విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యుత్‌శాఖ మరమ్మతులు, నిర్వహణ పనుల్లో భాగంగా ప్రత్యేకంగా చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.

**-- ముందస్తు భద్రతా చర్యలతో కొమ్మల తొలగింపు...........**

విద్యుత్ తీగలకు ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే సమయంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. విద్యుత్ లైన్‌ను తాత్కాలికంగా నిలిపివేసి, విద్యుత్ సరఫరా నిలిపివేత అనుమతి తీసుకున్న అనంతరం మాత్రమే కొమ్మలను తొలగించే పనులు చేపడుతున్నట్లు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో కేవలం విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న కొమ్మలను మాత్రమే తొలగించగా, మరికొన్ని చోట్ల ప్రమాదకరంగా విస్తరించిన చెట్ల కొమ్మలను యంత్రాల సహాయంతో గణనీయంగా కత్తిరించారు. కొన్ని చెట్లలో సగభాగం వరకు పెరిగిన కొమ్మలను తొలగించాల్సి వచ్చిందని సిబ్బంది తెలిపారు.

**-- విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా.....**

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్‌ను అందించడంతో పాటు వర్షాలు, గాలులు వీచే సమయంలో చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలపై పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అని విద్యుత్‌శాఖ సిబ్బంది పేర్కొన్నారు. ప్రజల భద్రత, విద్యుత్ సరఫరా అంతరాయాల నివారణే లక్ష్యంగా ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు చర్యలను కొనసాగిస్తామని అధికారులు తెలిపారు

## నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న..ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి, 04 సెప్టెంబర్ :** పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామంలో పెద్దపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,సింగిల్ విండో చైర్మన్ ముత్యాల నరేష్ నూతన గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,పాలకవర్గం మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు పలు గ్రామాల సర్పంచ్ లు,సింగిల్ విండో చైర్మన్ లు,మండల పార్టీ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాధ వేషధారణలో చిన్నారి ప్రణవి.. చూపరులను ఆకట్టుకున్న వేళ





**పార్వతీపురం, 04 సెప్టెంబర్:** పట్టణంలోని పండా వీధికి చెందిన బెలగాం శేషగిరి (శేషు), ఉషారాణి దంపతుల కుమార్తె బెలగాం ప్రణవి శ్రీకృష్ణాష్టమి సందర్భంగా రాధ వేషధారణలో ముస్తాబై రాధాకృష్ణ ఆలయానికి వచ్చింది. సంప్రదాయ దుస్తులు, ఆభరణాలతో రాధమ్మగా ముస్తాబైన చిన్నారి ప్రణవిని చూసి ఆలయానికి వచ్చిన భక్తులు, స్థానికులు మురిసిపోయారు.రాధమ్మ వేషంలో చిన్నారి ప్రణవి ముద్దుముద్దు హావభావాలతో చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారి వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు చిన్నారి రాధ వేషధారణ ఎంతగానో ఆకట్టుకుంది.

## పండా వీధి రాధాకృష్ణ ఆలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**- ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి: కమిటీ సభ్యులు**





**పార్వతీపురం, 04 సెప్టెంబర్ :** పట్టణంలోని పండా వీధిలో ఉన్న పురాతన రాధాకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణుల విగ్రహాలను పూలతో ప్రత్యేకంగా అలంకరించి, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని రాధాకృష్ణులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇప్పటికే భక్తులు, దాతల సహకారంతో ఆలయంలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అయితే ఆలయం మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.పురాతన ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్ది, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దాతల సహకారం ఎంతో అవసరమని కమిటీ సభ్యులు కోరారు. రాధాకృష్ణులపై భక్తి, విశ్వాసంతో ఉన్న దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తే ఆలయ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని వారు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ నేతల నిరసన.. అనంతరం పోలీసుల ఛేజింగ్!

- **ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకునేందుకు యత్నం.. పరుగులు పెట్టిన నేతలు, పోలీసులు**
- **చివరకు కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకున్న బాలానగర్ పోలీసులు**



**బాలానగర్ సెప్టెంబర్ 05 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ డివిజన్‌లో పర్యటించనున్నారన్న సమాచారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసనకు దిగారు. ఎమ్మెల్యే కృష్ణారావు పర్యటనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో బాలానగర్‌లో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ 'ఎ' బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్ తదితరులు ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకునేందుకు సిద్ధమయ్యారు. బీబీఆర్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాఘవేంద్ర టిఫిన్ సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో గుమిగూడిన విషయం తెలుసుకున్న బాలానగర్ సీఐ ప్రశాంత్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. పరిస్థితిని గమనిస్తూ కాంగ్రెస్ నేతల కదలికలపై నిఘా ఉంచారు. ఇంతలో రాజుకాలనీలోని పీజేఆర్ విగ్రహం వద్దకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వస్తున్నారన్న సమాచారం కాంగ్రెస్ నాయకులకు అందింది. దీంతో ఒక్కసారిగా వారు టిఫిన్ సెంటర్ నుంచి బయటకు వచ్చి పీజేఆర్ విగ్రహం వైపు పరుగులు తీశారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ, కొందరు నేతలు పోలీసులను తప్పించుకుని ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో సినీ ఫక్కీలో పోలీసుల ఛేజింగ్ చోటుచేసుకుంది. పులి శివకుమార్ గౌడ్, యుగంధర్ రెడ్డి, పులి శ్రీకాంత్ పటేల్ తదితర కాంగ్రెస్ నాయకులు రోడ్డుపై పరుగులు తీయగా, వారిని పట్టుకునేందుకు సీఐ ప్రశాంత్‌తో పాటు పోలీసులు కూడా పరుగులు తీశారు. దీంతో బాలానగర్ ప్రధాన రహదారిపై కొద్దిసేపు ఆసక్తికరమైన పరిస్థితి కనిపించింది. చివరకు పీజేఆర్ విగ్రహం సమీపంలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. అయితే తాము వెనక్కి తగ్గేది లేదంటూ కాంగ్రెస్ నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగినట్లు తెలిసింది. మళ్లీ అక్కడి నుంచి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని నిలువరించారు. ఈ క్రమంలో పోలీసులకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య సుమారు 15 నిమిషాల పాటు వాగ్వాదం జరిగింది. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకుని బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకునే ప్రయత్నం నేపథ్యంలో చోటు చేసుకున్న ఈ ఘటనతో బాలానగర్‌లో కొద్దిసేపు రాజకీయ వేడి నెలకొంది.

# ప్రభుత్వ భూమిలో పాఠశాల నిర్మాణం జరుగుతుంటే విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారు?

- **సర్వే నంబర్ 23లో నిర్మాణాలపై మూడు శాఖల మౌనం.. చర్యలు ఎక్కడ?**






ప్రభుత్వ భూమిగా పేర్కొంటున్న సర్వే నంబర్ 23లో రేడియంట్ హైస్కూల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఒక విద్యాసంస్థ నిర్మాణం జరుగుతున్నప్పుడు విద్యాశాఖ అధికారులు పాఠశాలకు సంబంధించిన అనుమతులు, గుర్తింపు, భవన సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించాల్సిన అవసరం ఉందా? లేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరోవైపు, భూమి ప్రభుత్వానికి చెందినదా? నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? అనే అంశాలను రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ భూమిలో నిర్మాణం జరుగుతుంటే రెవెన్యూ శాఖ మౌనం ఎందుకు? నిర్మాణ అనుమతుల విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారు? పాఠశాల నిర్వహణకు సంబంధించిన అనుమతులపై విద్యాశాఖ అధికారులు ఎలాంటి తనిఖీలు చేపట్టారు? అన్న ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, సర్వే నంబర్ 23 భూమి హక్కులు, నిర్మాణ అనుమతులు, పాఠశాల గుర్తింపు తదితర అంశాలపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

# చేతబడి అనుమానంతో రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్య!

- **మహబూబ్ అలీని కత్తులతో నరికి చంపిన ముఠా**
- **ఆరుగురు అరెస్ట్.. మైనర్ అదుపులో**
- **రెండు యాక్టివాలు, ఆరు కత్తులు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం**
- **మూఢనమ్మకమే హత్యకు కారణమంటున్న పోలీసులు**




**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 4 (పీపుల్స్ న్యూస్)**చేతబడి చేస్తున్నాడనే అనుమానం.. ఓ వ్యక్తి ప్రాణాలను బలిగొంది. మూఢనమ్మకంతో రియల్ ఎస్టేట్ వ్యాపారిని కత్తులతో దారుణంగా నరికి చంపిన ఘటన ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. కేసును ఛేదించిన ఫలక్‌నుమా పోలీసులు ఆరుగురు నిందితులతో పాటు ఓ మైనర్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రెండు యాక్టివా ద్విచక్ర వాహనాలు, ఆరు కత్తులు/బాకులు, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

**ఆల్మాస్ హోటల్ ఎదుట దాడి**

ఫలక్‌నుమా వట్టేపల్లిలోని ఫాతిమా నగర్‌కు చెందిన మహ్మద్ మహబూబ్ అలీ (53) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాడు. ఆగస్టు 30 రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో వట్టేపల్లిలోని ఆల్మాస్ హోటల్ ఎదురుగా ఉన్న సమయంలో కొంతమంది వ్యక్తులు కత్తులతో ఒక్కసారిగా అతనిపై దాడికి పాల్పడ్డారు.తల, ఛాతీ, చేతులపై తీవ్రంగా కత్తులతో నరకడంతో మహబూబ్ అలీ తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు అతడిని వెంటనే ప్రిన్సెస్ ఎస్రా ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

**కుమారుడి ఫిర్యాదుతో కేసు నమోదు**

మృతుడి కుమారుడు మహ్మద్ షానవాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 439/2026 కింద బీఎన్ఎస్ సెక్షన్లు 103(1), 61(2) రీ/డ 3(5), ఆర్మ్స్ యాక్ట్ సెక్షన్ 27(2) కింద కేసు నమోదు చేశారు.
హత్యకు పాల్పడిన నిందితుల కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు.

**పక్కా సమాచారంతో ఏడుగురు పట్టుబాటు**

దర్యాప్తులో లభించిన విశ్వసనీయ సమాచారంతో సెప్టెంబర్ 3న ఫలక్‌నుమా పోలీసులు ఆరుగురు నిందితులను, ఒక మైనర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

అరెస్టయిన నిందితులు:
ఏ1: మీర్జా మోహిన్ బైగ్
ఏ2: మహ్మద్ ఇమ్రాన్ అహ్మద్
ఏ3: మహ్మద్ నసీర్
ఏ4: షేక్ అక్రమ్
ఏ5: మహ్మద్ అబ్రార్ అలీ
ఏ6: మహ్మద్ సమీ అలియాస్ షట్టర్
జజా: మైనర్ బాలుడు

**తల్లి అనారోగ్యానికి చేతబడే కారణమని అనుమానం**

పోలీసుల దర్యాప్తు ప్రకారం.. ప్రధాన నిందితుడు మీర్జా మోహిన్ బైగ్, మృతుడు మహబూబ్ అలీ తన తల్లి తాహిరాపై చేతబడి చేశాడని నమ్ముతున్నాడు. దీంతోనే ఆమె దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతోందని భావించాడు. అంతేకాకుండా తన మేనమామ మహ్మద్ ఖలీల్ మరణానికి కూడా మహబూబ్ అలీ చేసిన చేతబడే కారణమని అనుమానించినట్లు పోలీసులు తెలిపారు.ఈ విషయాన్ని బైగ్ తన బావమరిది మహ్మద్ ఇమ్రాన్ అహ్మద్తో పంచుకున్నాడు. హత్యకు సహకరిస్తానని, అనంతరం బెయిల్ ఇప్పించేలా చూస్తానని ఇమ్రాన్ హామీ ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**కత్తులు సమకూర్చుకుని పక్కా ప్లాన్**

మహబూబ్ అలీని హత్య చేయాలని నిందితులు ముందుగానే పథకం వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆగస్టు 30న మహబూబ్ అలీ ఆల్మాస్ హోటల్ వద్ద ఉన్నాడని సమాచారం అందడంతో నిందితులు అయాన్ దర్బార్ హోటల్ వద్ద సమావేశమయ్యారు.అక్కడ ఆరు కత్తులు, బాకులు సమకూర్చుకుని రెండు యాక్టివా వాహనాలపై ఆల్మాస్ హోటల్ వద్దకు చేరుకున్నారు. మహబూబ్ అలీని అడ్డగించి విచక్షణారహితంగా కత్తులతో దాడి చేసి అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు.

**మూఢనమ్మకంతో హత్యలు వద్దు**

చేతబడి అనేది మూఢనమ్మకం మాత్రమేనని, దానికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్. శ్రీనివాస్ తెలిపారు. సాంకేతికంగా, శాస్త్రీయంగా ప్రపంచం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ ఇటువంటి మూఢనమ్మకాల కారణంగా హింసకు పాల్పడటం ఆందోళనకరమని పర్కొన్నారు.ప్రజలు మూఢనమ్మకాలను నమ్మవద్దని, ఏదైనా సమస్య ఎదురైతే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

**పోలీస్ బృందానికి అభినందనలు**

కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్ ఎం. అప్పల నాయుడు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ జకీర్ హుస్సేన్, క్రైమ్ టీమ్ను రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్. శ్రీనివాస్, ఫలక్‌నుమా ఏసీపీ ఎం.ఎ. జావీద్ అభినందించారు.

# బిస్కట్ కంపెనీలో భారీ చోరీ.. పాత కార్మికుడే దొంగ!

- రూ.24.49 లక్షల నగదు మాయం.. సీసీ కెమెరాలతో నిందితుడి ఆటకట్టు
- కొద్ది రోజుల్లోనే కేసును ఛేదించిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు
- నిందితుడి ఇంట్లో నగదు, మొబైల్ స్వాధీనం







**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 4 (పీపుల్స్ న్యూస్)**
కాటేదాన్‌లోని ప్రముఖ బిస్కట్ కంపెనీలో జరిగిన భారీ నగదు చోరీ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. కంపెనీలో గతంలో పనిచేసిన ఓ కార్మికుడే చోరీకి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు అతడి వద్ద నుంచి రూ.24,49,500 నగదు, రెడ్‌మి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

**లాకర్ పగులగొట్టి రూ.24 లక్షలు దోచేశాడు!**
కాటేదాన్‌లోని హర్ష్ బేకర్స్ బిస్కట్ కంపెనీలో క్యాషియర్‌గా పనిచేస్తున్న గడ్డం కురుమూర్తి ఆగస్టు 31న రాత్రి సుమారు 7.10 గంటలకు రోజువారీ కలెక్షన్‌కు సంబంధించిన రూ.24 నుంచి రూ.25 లక్షల నగదును కార్యాలయంలోని లాకర్‌లో భద్రపరిచారు. అనంతరం కార్యాలయానికి తాళం వేసి తాళాలను సెక్యూరిటీ గార్డుకు అప్పగించి వెళ్లారు.మరుసటి రోజు సెప్టెంబర్ 1 ఉదయం ఉద్యోగులు వెంకటమ్మ, దాంజీ సింగ్ కార్యాలయానికి చేరుకోగా తలుపులు, బీరువా, లాకర్ పగులగొట్టి కనిపించాయి. లాకర్‌లో ఉంచిన భారీ నగదు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**సీసీ కెమెరాలే కీలక ఆధారం**
ఫిర్యాదు అందుకున్న మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. ఘటనాస్థలంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. సాంకేతిక ఆధారాలతో పాటు పలువురు సాక్షులను విచారిస్తూ నిందితుడి ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు.దర్యాప్తులో చోరీ వెనుక అదే కంపెనీలో గతంలో పనిచేసిన కార్మికుడు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

**ఇంట్లోనే దాచిన దొంగతనం సొమ్ము**
పోలీసులు నిందితుడు లిఅనిల్ నాగోరావు కాంబ్లే (28)లిను అరెస్ట్ చేశారు. లేబర్/హెల్పర్‌గా పనిచేసే అతడు ప్రస్తుతం జల్‌పల్లిలోని శ్రీరామ్ కాలనీలో నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించినట్లు వెల్లడించారు.అతడి ఇంట్లో దాచి ఉంచిన రూ.24,49,500 నగదు, ఒక రెడ్‌మి మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**వ్యాపారులకు పోలీసుల హెచ్చరిక**
నగదు లావాదేవీలు జరిగే వ్యాపార సంస్థలు ఉద్యోగులను నియమించుకునే సమయంలో వారి నేపథ్యాన్ని పూర్తిగా పరిశీలించాలని పోలీసులు సూచించారు. నగదు, విలువైన వస్తువుల బాధ్యతలను ఒకే వ్యక్తికి అప్పగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.రోజువారీ నగదు లావాదేవీలు, స్టాక్ వివరాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయడంతో పాటు నగదు, విలువైన వస్తువులను భద్రమైన లాకర్లలో ఉంచాలని సూచించారు. సంస్థల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

**పోలీస్ బృందానికి అభినందనలు**
ఈ ఆపరేషన్‌ను రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్. శ్రీనివాస్ ఐపీఎస్, చంద్రాయణగుట్ట ఏసీపీ ఎ. సుధాకర్ పర్యవేక్షణలో మైలార్‌దేవ్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ చ. శ్రీనివాస్, డీఐ ఎం.డి. మక్సూద్ అలీ, ఎస్‌ఐ పి. విశ్వనాథ్, డీఎస్‌ఐ బి. వేణుగోపాల్, పోలీసు సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు.

# గంటేడ గౌరునాయుడు చేతుల మీదుగా సాహితీ సమ్మేళనం పోస్టర్ విడుదల



**పార్వతీపురం, 04 సెప్టెంబం**
రోజురోజుకూ ప్రజా జీవితం సంక్షోభంలోకి కూరుకుపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సమాజాన్ని తిరిగి దారిలో పెట్టగలిగే సత్తా సృజనకారులకే ఉందని ప్రముఖ సాహితీవేత్త గంటేడ గౌరునాయుడు అన్నారు. అక్టోబర్ 10, 11 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సాహితీ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం స్థానిక వేదాంత కళాశాలలో ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్వతీపురం అరసం అధ్యక్షుడు సిరికి స్వామినాయుడు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన రచయితలతో పాటు కొత్తగా కలం పట్టిన యువ రచయితల మేలుకలయికగా సాహితీస్రవంతి నిర్వహిస్తున్న ఈ సమ్మేళనానికి రచయితలు, కవులు, సాహితీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్నేహకళాసాహితి అధ్యక్షులు మల్లిపురం జగదీష్, కార్యదర్శి పక్కి రవీంద్రనాథ్, కోశాధికారి చందనపల్లి గోపాలరావు, వేదాంత కళాశాల కరస్పాండెంట్ పి. అప్పారావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రత్యేక పూజలు



**పార్వతీపురం, 04 సెప్టెంబర్**
పట్టణంలోని రైతుబజారు దారిలో గల శ్రీశ్రీశ్రీ రాధాకృష్ణ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ రాధాకృష్ణ మందిర ఆలయ కమిటీ, గోపాలకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు నియోజకవర్గ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.తమ ఆహ్వానాన్ని మన్నించి వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావును ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ పెద్దలు, సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల రవాణాకు ట్రాఫిక్ ఆంక్షలు!

- ధూల్‌పేట్‌లో 5 నుంచి 14 వరకు మళ్లింపులు
- బోయిగూడ కమాన్--గాంధీ విగ్రహం మార్గంలో సాధారణ వాహనాలకు నోఎంట్రీ
- విగ్రహాల వాహనాలకు ప్రత్యేక మార్గాలు.. రాత్రి 10 తర్వాతే తరలింపునకు అనుమతి

**హైదరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 4 (పీపుల్స్ న్యూస్)**
వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో ధూల్‌పేట్ ప్రాంతంలో వినాయక విగ్రహాల విక్రయాలు, కొనుగోళ్లు, రవాణాను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు ప్రకటించారు. సెప్టెంబర్ 5 ఉదయం 7 గంటల నుంచి సెప్టెంబర్ 14 రాత్రి 10 గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. బోయిగూడ కమాన్ నుంచి గాంధీ విగ్రహం వరకు, గాంధీ విగ్రహం నుంచి బోయిగూడ కమాన్ వైపు సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా అనుమతించరు.

**విగ్రహాల వాహనాలకు ప్రత్యేక మార్గం**
వినాయక విగ్రహాల రవాణా కోసం వచ్చే వాహనాలు పూరానాపూల్, గాంధీ విగ్రహం మార్గం నుంచి ప్రవేశించి.. బోయిగూడ కమాన్ ఎక్స్ రోడ్స్ మీదుగా బయటకు వెళ్లాల్సి ఉంటుంది.మంగళ్‌హాట్ వైపు వెళ్లే సాధారణ లారీలు, ఇతర వాహనాలను పూరానాపూల్, గాంధీ విగ్రహం మార్గాల నుంచి టక్కర్‌వాడి టీ-జంక్షన్, జిన్సీ చౌరాహి, ఘోడే-కీ-ఖబర్ వైపు మళ్లించనున్నారు.

**సీతారాంబాగ్ వైపు నుంచి వచ్చే వాహనాలకు మళ్లింపు**
సీతారాంబాగ్ వైపు నుంచి మంగళ్‌హాట్, పూరానాపూల్ వైపు వెళ్లే సాధారణ వాహనాలను భోయిగూడ కమాన్ వద్ద అఘాపురా, ఘోడే-కీ-ఖబర్, జిన్సీ చౌరాహి, టక్కర్‌వాడి టీ-జంక్షన్, జుమేరాత్‌బజార్, పూరానాపూల్ వైపు మళ్లించనున్నారు. అదేవిధంగా దారుస్సలాం వైపు నుంచి మంగళ్‌హాట్ మీదుగా పూరానాపూల్ వెళ్లే సాధారణ వాహనాలను అఘాపురా వద్ద మహాలక్ష్మి టిఫిన్ సెంటర్, ఘోడే-కీ-ఖబర్, టక్కర్‌వాడి టీ-జంక్షన్ వైపు మళ్లించనున్నారు.

**లారీలు, డీసీఎంలకు పార్కింగ్ ఏర్పాట్లు**
వినాయక విగ్రహాల రవాణా కోసం వచ్చే లారీలు, డీసీఎంలను జుమేరాత్‌బజార్ గ్రౌండ్‌లో పార్క్ చేయాల్సి ఉంటుంది. అక్కడి నుంచి విగ్రహాలను తీసుకెళ్లేందుకు రాత్రి 10 గంటల తర్వాత మాత్రమే అనుమతి ఇస్తారు.అదేవిధంగా విగ్రహాల రవాణా వాహనాలను పూరానాపూల్ 100 ఫీట్ల రోడ్డులో పార్క్ చేసుకోవాల్సి ఉంటుంది.భారీ వర్షాలు కురిసే పరిస్థితుల్లో ఎం.జే. బ్రిడ్జి నుంచి జుమేరాత్‌బజార్ రోడ్డు వరకు జుమేరాత్‌బజార్ పార్కింగ్ ప్రాంతం వరకు వాహనాలను ఒకే వరుసలో పార్క్ చేయాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

**ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలి**
ధూల్‌పేట్ ప్రాంతంలో వినాయక విగ్రహాల కొనుగోలు, విక్రయాలు, రవాణా కారణంగా భారీగా ట్రాఫిక్ పెరిగే అవకాశం ఉన్నందున నగర వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపులను ముందుగానే గమనించి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సూచించారు. తాజా ట్రాఫిక్ సమాచారం కోసం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల సోషల్ మీడియా వేదికలను అనుసరించాలని, అత్యవసర పరిస్థితుల్లో ట్రాఫిక్ హెల్ప్‌లైన్ 9010203626ను సంప్రదించాలని కోరారు.వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ హైదరాబాద్ సిటీ డి. జోయల్ డేవిస్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# సంబరాలు కాదు.. సమస్యలు పరిష్కరించండి:

## - విలేకరుల సమావేశంలో బీజేపీ ఫైర్




**పెబ్బేరు, 04 సెప్టెంబర్**
కాంగ్రెస్ ప్రభుత్వం 1000రోజుల పాలన సంబరాలు చేసుకుంటున్నా, మండలంలోని ఏ ఒక్క అభివృద్ధి పనిని పూర్తి చేయలేదని బీజేపీ పట్టణ శాఖ విమర్శించింది.శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వనపర్తి రోడ్డు,జాతీయ రహదారి-44 సర్వీస్ రోడ్లు,సిమెంట్ రోడ్లు, మురికి కాలువలు,ఫిషరీస్ కాలేజీ రోడ్డు,పీహెచ్‌సీలో సిబ్బంది, పరికరాల కొరత వంటి చాలా సమస్యలున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.మున్సిపల్ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రొసీడింగ్స్‌కు నిధులు మంజూరు చేయకుండా సంబరాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతి కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు గౌని హేమారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి రాఘవేంద్రగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎర్రం రమేష్ బాబు, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నరసింహనాయుడు, సీనియర్ నేత చింతల రామకృష్ణ యాదవ్, కిసాన్ మోర్చా నాయకులు కసిరెడ్డి వెంకట్రామ్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి సర్వేశ్వర్ గౌడ్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల నిరసన.. అనంతరం పోలీసుల ఛేజింగ్!

- ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకునేందుకు యత్నం.. పరుగులు పెట్టిన నేతలు, పోలీసులు
- చివరకు కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకున్న బాలానగర్ పోలీసులు



**బాలానగర్ సెప్టెంబర్ 05 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ డివిజన్‌లో పర్యటించనున్నారన్న సమాచారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసనకు దిగారు. ఎమ్మెల్యే కృష్ణారావు పర్యటనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో బాలానగర్‌లో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ 'ఎ' బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్,కాంగ్రెస్ అధికార ప్రతినిధి మదన్ మోహన్ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్ తదితరులు ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకునేందుకు సిద్ధమయ్యారు. బీబీఆర్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాఘవేంద్ర టిఫిన్ సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో గుమిగూడిన విషయం తెలుసుకున్న బాలానగర్ సీఐ ప్రశాంత్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. పరిస్థితిని గమనిస్తూ కాంగ్రెస్ నేతల కదలికలపై నిఘా ఉంచారు. ఇంతలో రాజుకాలనీలోని పీజేఆర్ విగ్రహం వద్దకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వస్తున్నారన్న సమాచారం కాంగ్రెస్ నాయకులకు అందింది. దీంతో ఒక్కసారిగా వారు టిఫిన్ సెంటర్ నుంచి బయటకు వచ్చి పీజేఆర్ విగ్రహం వైపు పరుగులు తీశారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ, కొందరు నేతలు పోలీసులను తప్పించుకుని ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో సినీ ఫక్కీలో పోలీసుల ఛేజింగ్ చోటుచేసుకుంది. పులి శివకుమార్ గౌడ్, యుగంధర్ రెడ్డి, పులి శ్రీకాంత్ పటేల్ తదితర కాంగ్రెస్ నాయకులు రోడ్డుపై పరుగులు తీయగా, వారిని పట్టుకునేందుకు సీఐ ప్రశాంత్‌తో పాటు పోలీసులు కూడా పరుగులు తీశారు. దీంతో బాలానగర్ ప్రధాన రహదారిపై కొద్దిసేపు ఆసక్తికరమైన పరిస్థితి కనిపించింది. చివరకు పీజేఆర్ విగ్రహం సమీపంలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. అయితే తాము వెనక్కి తగ్గేది లేదంటూ కాంగ్రెస్ నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగినట్లు తెలిసింది. మళ్లీ అక్కడి నుంచి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని నిలువరించారు. ఈ క్రమంలో పోలీసులకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య సుమారు 15 నిమిషాల పాటు వాగ్వాదం జరిగింది. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకుని బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకునే ప్రయత్నం నేపథ్యంలో చోటు చేసుకున్న ఈ ఘటనతో బాలానగర్‌లో కొద్దిసేపు రాజకీయ వేడి నెలకొంది.

# మహాలక్ష్మి దేవాలయం వద్ద మొక్కల పంపిణీ





**మంథని, 04 సెప్టెంబర్** మంథని మున్సిపాలిటీ పరిధిలోని మహాలక్ష్మి దేవాలయం వద్ద శుక్రవారం మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, స్థానిక కౌన్సిలర్ మారుపాక నిహారిక నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానిక ప్రజలకు, భక్తులకు మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని పచ్చదనం పెంపొందించేందుకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. అలాగే భావితరాలకు స్వచ్ఛమైన, పచ్చని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ , మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు నూకల కమల్, జంభోజు శ్రీమతి, పెంటరి రాజు, స్థానిక ప్రజలు, భక్తులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తున్న రామగుండం బిజెపి పార్టీ రాష్ట్ర నాయకురాలు సోమవారపు లావణ్య




**పెద్దపల్లి, సెప్టెంబర్ 04** ప్రశ్నిస్తున్న రామగుండంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిన 6గ్యారెంటీలు 420 హామీల పట్ల రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలను చైతన్యం చేస్తూ ప్రతి డివిజన్ లో ప్రజల వద్దకు వెళ్తూ రామగుండం పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి ధ్యేయం గా ముందుకు సాగుతున్న బీజేపీ రాష్ట్ర నాయకురాలు ఉన్నత విద్యావంతురాలు ఐనా సోమరాపు లావణ్య చేస్తున్న కార్యక్రమాన్ని ఫోన్ లో ప్రసంశించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నరపురాజు రాంచందర్ రావు. గత వారం రోజులుగా బీజేపీ కార్యకర్తలు రామ గుండం కార్పొరేషన్ లో డివిజన్ల వారీగా పర్యటన చేస్తూ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలని ఎక్క డిక్కడ ఎండగడుతూ ప్రజలతో మమేకమై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసపూరిత హామీలను ప్రజ లకు తెలియ చేయడమే లక్ష్యంగాప్రశ్నిస్తున్న రామగుండశీఅని ఇంత మంచి కార్యక్రమం పట్ల బీజేపీ రథ సారది హర్షం వ్యక్తం చేయడమే కాక ఈ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులతో పాటుగా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమం నిర్వహిస్తే తప్పక హాజరు అవుతానని హామీ ఇవ్వడం జరిగింది.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా బావ--బామ్మర్దులు





**పార్వతీపురం మన్యం జిల్లా, 04 సెప్టెంబర్**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 5న రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలకు బావ--బామ్మర్దులైన ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. నర్సిపురం జెడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీ బి.వి. పట్నాయక్, రావివలస జెడ్పీ హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీ బెహరా సంతోష్ కుమార్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలు అందుకోనున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, విద్యారంగంలో వారు అందించిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఈ పురస్కారాలకు వారిని ఎంపిక చేసింది. శిష్టకరణం వర్గానికి చెందిన బి.వి. పట్నాయక్, బెహరా సంతోష్ కుమార్‌లు బావ--బామ్మర్దులుగా ఉంటూ ఒకేసారి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా శిష్టకరణం వర్గీయులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు వారిని అభినందించారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్ సెప్టెంబర్ 05 ( పీపుల్స్ న్యూస్)**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ సొసైటీలో భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివరాం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ పరమాత్మ మండపంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి జీవితం, బోధనలు, ధర్మాన్ని కాపాడేందుకు ఆయన చూపిన మార్గం నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. శ్రీకృష్ణుని సందేశాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను



పెంపొందించాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని శ్రీకృష్ణ పరమాత్మను ప్రార్థించినట్లు తెలిపారు. జన్మాష్టమి సందర్భంగా సొసైటీలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చిన్నారులు, మహిళలు, యువత ఉత్సాహంగా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, సీనియర్ నాయకులు చెన్నయ్య, సొసైటీ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, ప్రసాద వితరణ చేశారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో చిన్నారుల సందడి.. ఉట్టి కొట్టి అలరించిన విద్యార్థులు








**రామగుండం ఎన్టీపీసీ, సెప్టెంబర్ 4 (పీపుల్స్ న్యూస్)**
శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎన్టీపీసీ పలు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి పలువురిని అలరించారు. చిన్నారులు నెమలి పింఛం, వేణువు ధరించి శ్రీకృష్ణుడి వేషంలో, సంప్రదాయ దుస్తులతో గోపికల వేషధారణలో సందడి చేశారు. పాఠశాల ప్రాంగణాలు కృష్ణమయంగా మారగా, విద్యార్థుల ప్రదర్శనలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. అనంతరం సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఉట్టిని కొట్టేందుకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. శ్రీకృష్ణుడి బాల్య లీలలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేలా జరిగాయని ఉపాధ్యాయులు తెలిపారు. వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# పగతో రౌడీషీటర్ హతం!

**- కళ్లలో పెప్పర్ స్ప్రే.. కత్తులతో దాడి**

**- అరామ్‌ఘర్ వద్ద ముగ్గురు నిందితుల అరెస్ట్**

**హైదరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 4 (పీపుల్స్ న్యూస్)**పాత కక్షల నేపథ్యంలో రౌడీషీటర్ మహ్మద్ అబ్దుల్ రవూఫ్ దారుణ హత్యకు గురైన కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు వేగంగా ఛేదించారు. ప్రధాన నిందితుడు మహ్మద్ జావేద్ అలియాస్ హెక్లా జావేద్‌తో పాటు మహ్మద్ అబ్దుల్లా, షేక్ ఆరిఫ్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. 2024 మే 19న కర్ణాటకలో తన తమ్ముడు సాజిద్ మృతి చెందడానికి రవూఫ్ కారణమని భావించిన జావేద్ అతనిపై కక్ష పెంచుకున్నాడు. రవూఫ్ తమను తరచూ బెదిరిస్తూ, హేళన చేసేవాడని పేర్కొంటూ అతడిని హతమార్చేందుకు ముగ్గురూ పథకం రచించారు. పథకంలో భాగంగా సెప్టెంబర్ 2 రాత్రి 11 గంటల సమయంలో ఆటోలో వెళ్తున్న రవూఫ్‌ను అడ్డగించిన నిందితులు ముందుగా కళ్లలో పెప్పర్ స్ప్రే చల్లారు.



అనంతరం కత్తులతో విచక్షణారహితంగా దాడి చేయడంతో రవూఫ్ అక్కడికక్కడే మృతి చెందాడు. హత్యకు ఉపయోగించిన కత్తులు, రక్తపు మరకలున్న దుస్తులు, పెప్పర్ స్ప్రే సీసాలను పల్లె చెరువు సమీపంలోని పొదల్లో దాచిపెట్టి నిందితులు పరారయ్యారు. హత్య అనంతరం కర్ణాటకలోని బసవకల్యాణ్ వైపు పారిపోతుండగా సెప్టెంబర్ 4 ఉదయం అరామ్‌ఘర్ సమీపంలో పోలీసులు ముగ్గురినీ అదుపులోకి తీసుకున్నారు. జావేద్ వద్ద నుంచి మృతుడి మొబైల్ ఫోన్, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల సమాచారంతో హత్యాయుధాలు, ఇతర కీలక ఆధారాలను పోలీసులు రికవరీ చేశారు. 180 కేసుల నేర చరిత్ర! ప్రధాన నిందితుడు జావేద్‌పై హైదరాబాద్, పరిసర జిల్లాలు, కర్ణాటకలో కలిపి సుమారు 180 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆరిఫ్‌పై మూడు, అబ్దుల్లాపై ఒక కేసు నమోదై ఉన్నట్లు వెల్లడించారు. ముగ్గురు నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు రాజేంద్రనగర్ జోన్ డీసీపీ తెలిపారు.

# పోలీసు సేవల్లో మహేష్ భగవత్‌కు 30 ఏళ్ల ప్రస్థానం

**- క్రమశిక్షణ, నిజాయితీ, ప్రజాసేవకు ప్రతీకగా ఐపీఎస్ అధికారి**

**- 1996లో ఐపీఎస్ ప్రస్థానం.. నేటితో మూడు దశాబ్దాల సేవ పూర్తి**

**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 4 (పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ ఎం. భగవత్ ఐపీఎస్ పోలీసు సేవల్లో 30 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. 1996 సెప్టెంబర్ 4న ముస్సోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (LBSNAA)లో 62వ ఫౌండేషన్ కోర్సులో చేరిన ఆయన, మూడు దశాబ్దాలుగా పోలీసు, ప్రజాసేవలో విశిష్ట సేవలందిస్తున్నారు. క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో



విధులు నిర్వర్తిస్తూ పోలీసు శాఖలో ప్రత్యేక గుర్తింపు పొందిన మహేష్ భగవత్ ప్రస్థానం సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ బాధ్యతలు నిర్వహించిన ఆయన సేవా ప్రయాణంలో ఎన్నో కీలక బాధ్యతలు చేపట్టారు. మూడు దశాబ్దాల సేవా ప్రస్థానం1996లో ప్రారంభమైన ఐపీఎస్ ప్రస్థానం నేటితో 30 ఏళ్లకు చేరుకుంది. పోలీసు విధుల్లో క్రమశిక్షణ, సమగ్రత, ప్రజాసేవను ప్రధానంగా చేసుకున్న ఆయన ప్రయాణం యువతకు, సివిల్ సర్వీసెస్ ఆశావహులకు ఆదర్శంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా పోలీసు శాఖ వర్గాలు, సహచరులు మహేష్ భగవత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# సర్కారు భూమి కబ్జా కనిపించదా..?

# రెవెన్యూ శాఖకు కళ్ళున్నాయా...?!

●గాజులరామారం సర్వే నంబర్ 329లో యథేచ్ఛగా ఆక్రమణలు -- అధికారులు మాత్రం చోద్యం!

●ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన ఎమ్మార్వో ఏం చేస్తున్నారు..?

●కబ్జాదారులపై చర్యలు తీసుకోకుండా మీనమేషాలు ఎందుకు..?

●అధికారుల మౌనం వెనుక అసలు మతలబేంటి..?









**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 4 (పీపుల్స్ న్యూస్)**

కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం పరిధిలోని సర్వే నంబర్ 329 ప్రభుత్వ భూమిపై ఆక్రమణలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నా రెవెన్యూ అధికారులు మాత్రం నిమ్మ కు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులు కళ్లముందే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా ఎందుకు స్పందిం చడం లేదన్న ప్రశ్నలు స్థానికుల్లో తీవ్రంగా వ్యక్తమవు తున్నాయి.ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుంటే అడ్డుకోవాల్సిన రెవెన్యూ యంత్రాంగం ఎక్కడుంది? ఆక్రమణలు గుర్తించలేనం తగా వ్యవస్థ నిర్వీర్యమైందా? లేక గుర్తించినా పట్టించుకోకుండా వదిలేస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సర్కారు భూమిని కాపాడలేని అధికారులు పదవుల్లో ఎందుకు? అన్న ప్రశ్న ఇప్పుడు ప్రధానంగా మారింది. ప్రభుత్వ భూమిపై ఒక్క ఇటుక పడినా స్పందించాల్సిన అధికారులు, నిర్మాణాలు వెలిసే వరకు వేచి చూస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.ఇక కబ్జాలపై ఫిర్యాదులు, సమాచారం ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకు జరుగుతోంది? కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎవరి ఒత్తిళ్లు అడ్డుగా నిలుస్తున్నాయి? అధికారుల మౌనం వెనుక ఏదైనా 'వాటా' వ్యవహారం ఉందా? అన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే వీటిపై సంబం ధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వ భూమి ప్రజల ఆస్తి. దానిని కాపాడాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తే, కబ్జాదారులకు పరోక్షంగా ప్రోత్సాహం ఇచ్చినట్టే అవుతుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు సర్వే నంబర్ 329పై సమగ్ర విచారణ జరిపి, భూమి ప్రస్తుత పరిస్థితి, ఆక్రమణల వివరాలు, అనుమతులు, నిర్మాణాలపై చర్యల వివరా లను బహిర్గతం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## తులసి ఆకులతో శ్రీకృష్ణుని ఆకృతి



**ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం,సెప్టెంబర్ 4,**

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీనివాసపురం 8వ తరగతి విద్యార్థులు వెన్నెల, కావ్య, రేష్మి, గీతిక, మంగతాయారు కృష్ణాష్టమి సందర్భంగా ఏలూరు జిల్లా స్కౌట్స్ ట్రైనింగ్ కమిషనర్ శ్రీ బి నాగేశ్వరరావు వారి ఆధ్వర్యంలో కృష్ణుని బొమ్మ తులసి ఆకులతో తయారుచేసి కృష్ణాష్టమి శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు. వారు చేసిన నమూనా బొమ్మలకు ప్రధా నోపాధ్యాయురాలు శ్రీమతి ఇ గంగాదేవి మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపి ఉన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు, సెప్టెంబర్ - 04...**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నదే కూటమి ప్రభుత్వ అభిమతమని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. అందుకు అవసరమైన కసరత్తును పూర్తిచేసుకుంటూ వస్తున్నామని, అర్హులందరికీ అన్నివిధాలా న్యాయం చేస్తామని ఆయన భరోసా కల్పించారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ శుక్రవారం కూడా యధావిధిగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చారు. తనను కలిసేందుకు విచ్చేసిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి,,, వారి నుండి వినతులు స్వీకరించారు. అలాగే వారి సాధకబాధకాలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. నేనున్నానంటూ ధైర్యం చెప్పారు. అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈక్రమంలో ఎక్కువ మంది తమకు సామాజిక భద్రతా పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. వారి వినతులను ఆత్మీయంగా స్వీకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి,,, రానున్న రోజుల్లో అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానంటూ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం మాటలకే పరిమితం కాకుండా ఒకపక్క అభివృద్ధిని, మరోపక్క సంక్షేమాన్ని చేతల్లో చేసి చూపిస్తున్నామని అన్నారు. తద్వారా రాష్ట్రం ప్రగతిపథంలో పయనిస్తోందంటూ ఆయన వ్యాఖ్యానించారు. దీనిలో భాగంగానే అర్హులందరికీ నూరుశాతం న్యాయం చేయాలనే ప్రధాన దృఢ సంకల్పంతో ముందుకు కదులుతున్నామని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం కల్పిస్తూ, ప్రజలకు అత్యంత దగ్గరగా ఉంటూ, పారదర్శక విధానాలను అమలు చేస్తూ వస్తున్నామని ఆయన వెల్లడించారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి అర్హులందరికీ సామాజిక భద్రతా పెన్షన్‌లు మంజూరు చేసేందుకు కూటమి ప్రభుత్వం బృహత్తర ప్రణాళికలను సిద్ధం చేసిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి, నాయకులు నెరుసు గంగరాజు, లంకపల్లి మాణిక్యాలరావు, ఆర్నేపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు...

## ముక్కోటి నాటికి ఉత్తర ద్వారం పనులు పూర్తి చేయాలి.

**- పుష్కరాల నాటికి ఘాట్ల అభివృద్ధి పూర్తి చేయాలి**

**భద్రాచలం,సెప్టెంబరు.4**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ ఆయన వెంట ఉన్నారు.ఆలయానికి చేరుకున్న మంత్రికి ఐటీడీఏ పీవో రాహుల్, ఆలయ ఈవో దామోదర్, తహసీల్దార్ రవికుమార్, ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం అర్చకులు తీర్థప్రసా దాలు, శేషవస్త్రాలు అందజేశారు.పనుల పరిశీలనఆల య పరి సరాల్లో జరుగుతున్న అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిత్రకూట మండపం, గోశాల, అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, ఉత్తర ద్వార దర్శనం, రామాలయం, మాడవీధులు తదితర ప్రాంతాల్లో పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్లు, ఆర్కిటెక్ట్‌లతో మాట్లాడి పనులను వేగవంతం చేయాలని సూచించారు.డిసెంబరులో జరిగే



ముక్కోటి ఉత్సవాల నాటికి ఉత్తర ద్వార అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో జరిగే శ్రీరామనవమి ఉత్సవాల నాటికి మిగిలిన పనులన్నీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పుష్కరాల నాటికి ఘాట్లు సిద్ధంవచ్చే ఏడాది జూన్--జులైలో జరిగే గోదావరి పుష్కరాల ప్రారంభం నాటికి గోదావరి పరివాహక ప్రాంతంలోని ఘాట్ల నిర్మాణం, అభివృద్ధి పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశి ంచారు. ఆలయ పరిసరాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.276 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. నిర్మాణాల్లో నాణ్యతా లోపాలకు తావులేకుండా చూడాలని, దశాబ్దాల పాటు పటిష్టంగా ఉండేలా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. 'దక్షిణ అయోధ్య'గా పేరుగా ంచిన భద్రాచలం ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ఏడాది శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొని ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తుచేశారు.కార్యక్రమంలో వివిధ శాఖల అధి కారులు, ఆలయ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో మొత్తం ఇంజక్షన్ల విక్రయాలు

**ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం సెప్టెంబర్ 4,**



ఏజెన్సీ ముఖద్వారం అయినజంగారెడ్డిగూడెం ప్రాంతంలో మత్తు ఇంజెక్షన్ల అక్రమ విక్రయాలు కలకలం సృష్టిస్తున్నాయి. గురువారం వెలుగులోకి వచ్చిన మత్తు ఇంజక్షన్ల రాకెట్ ముఠా గుట్టు రట్టు చేశారు. గురు శుక్రవారాలలో అధికారుల తనిఖీ లలో వేల కొద్ది మత్తు ఇంజెక్షన్లు బయటపడటంతో ప్రాంత ప్రజలంతా ఒకసారిగా ఆందోళన చెందుతున్నారు తాజాగా బైపాస్ రోడ్డులో ఉన్న ఒక ప్లైవుడ్ వర్క్ షాప్ లో అమ్మకానికి నిల్వ ఉంచిన వేల ఇంజెక్షన్ల ను ఔషధ నియంత్రణ అధికారులు స్వాధీనం చేసుకున్నారు పట్టణం లోని రెండు మెడికల్ షాపులు, ఏజెన్సీ లపై కేసులు నమోదు చేసి ఔషధ నియంత్రణ అధికారులు, పోలీసులు పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. ఏజెన్సీ ప్రాంతంలో వేలాది మత్తు ఇంజక్షన్లు బయటపడటంతో ప్రజలకు హానికరమైన ఈ మత్తు మందును ఏ విధంగా ఉపయోగిస్తున్నారు. దీనివలన ప్రజలకు కలిగిన నష్టం ఏమిటి. అలాగే ఈ మత్తు ఇంజక్షన్లను స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రుల వారు ఏమైనా వినియోగించారనే కోణంలో కూడా దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు. ఈ మత్తు ఇంజక్షన్ల రాకెట్ వెనక ఉన్న ముఠా పెద్దలు ఎవరో అనేది ఇప్పుడు తేల్చే పనిలో ఔషధ తనిఖీ అధికారులు పోలీసులు నిమగ్నమయ్యారు.

# రఘునాథపాలెం మండల సమగ్ర అభివృద్ధికి, రైతు సంక్షేమానికి అన్ని చర్యలు.

●రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

●ఎల్నినో దృష్ట్యా రైతులు తక్కువ కాలపరిమితి పంటలు సాగు చేయాలి

●పామాయిల్ సాగుతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు

●పోడు భూముల సమస్యలు పరిష్కరిస్తాం

●పురానితండా లో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి





ఖమ్మం/సెప్టెంబర్04/(పీపుల్స్ న్యూస్)
రఘునాథపాలెం మండల ప్రజల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వంఅన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం రఘునాథపాలెం మండలం పురానితాండ గ్రామంలో పురానితాండ జెడ్ పీ రోడ్డు నుండి రేపల్లెవాడ తాండ వరకు రూ. 330.92 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్నినో దృష్ట్యా తీవ్ర వాతావరణ పరిస్థితులు, వర్షాభావం, అల్ప వర్షపాతం వుందని, రైతులు సాంప్రదాయ పంటల కంటే తక్కువ కాలపరిమితి కలిగిన పంటలు సాగుచేయాలన్నారు. ఆయిల్ పామ్, మిర్చి, కూరగాయల సాగు తో లాభాలొస్తాయన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ఎకరాకు రూ. 50,000 వరకు ప్రోత్సాహకం, అంతరపంటగా కూరగాయలు వేస్తే అదనంగా రూ. 2,000తో పాటు ఉచితంగా డ్రిప్ పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా 40 ఏళ్ల వరకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని మంత్రి వివరించారు. గిరిజన విద్యార్థుల కోసం ఐటీడీఏ ఆధ్వర్యంలో 'స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్' పాఠశాలను త్వరలోనే ప్రారంభించనున్నారని మంత్రి తెలిపారు. ఇంటీగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు జరుగుతున్నాయని, ఇందులో ఇంగ్లీష్ మీడియం లో బోధన ఉంటుందని అన్నారు. స్వామినారాయణ స్కూళ్లలో స్థానిక పేద పిల్లలకు 10% ఉచిత సీట్లు లభించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పిల్లలను మంచిగా చదివించాలని, చదువుతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.నిరుపేదలు, గుడిసెలలో నివసించే వారిని గుర్తించి వారికి ప్రాధాన్యత క్రమంలో 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతోందని, మంత్రుల చొరవతో పెద్ద ఎత్తున నిధులు మంజూరవుతూ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తవుతున్నా యని తెలిపారు. ఇతర జిల్లాల్లో పనిచేసిన అనుభవంతో పోలిస్తే, ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పనులు అత్యంత వేగంగా, పారదర్శక ంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాకు భారీగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్, జిల్లా అటవీ అధికారి అనూప్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మం తరావు, డీసీవో గంగాధర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, ఇర్రిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, పిఆర్ ఈఈ మహేష్ బాబు, రఘునాథపాలెం మండల ఎంపీడీవో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, గ్రామ సర్పంచ్ మూడ్ చిన్న, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# అధిక వోల్టేజ్ తో గృహోపకరణాలు దగ్ధం ఏఈకి వినతి



యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 4
యాదగిరిగుట్ట పట్టణంలోని గాంధీనగర్ లో అధిక వోల్టేజ్ తో విద్యుత్ సరఫరా కావడంతో గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. టీవీలు, ఫ్యాన్లు, ఫ్రిజ్ లు, ట్యూబ్ లైట్లు కాలిపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విద్యుత్ హెచ్చుతగ్గుల సమస్యపై గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.అధిక వోల్టేజ్ రాకుండా చర్యలు తీసుకొని సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ టీజీఎస్పీడీసీఎల్ ఏఈ సురేంద్ర నాయుడుకి వినతిపత్రం అందజేశారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని కోలచందు రాజు శివ కోరారు.

# యాదగిరిగుట్టలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు.

**వైభవంగా నవకలశ తిరుమంజనం ప్రత్యేక తిరువారాధన, తీర్థ ప్రసాద గోష్టి.**



యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 4,
గోకులాష్టమి,కణ్ణన్ తిరునక్షత్ర ఉత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ పుణ్యక్షేత్రం యాద గిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆలయంలో శుక్రవారం ఆలయ సాంప్రదాయం ప్రకారం శ్రీ పాంచరాత్ర ఆగమానుసారం స్వామివారికి విశేష నవకలశ తిరుమంజనం,ప్రత్యేక తిరువారాధన సేవాకాలం, ఆరగింపు, తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు.సాయంత్రం ఆలయ ఆస్థాన మండపంలో కృష్ణాష్టమి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.'కృష్ణం వందే జగద్గురుమ్' అనే సందేశంతో శ్రీకృష్ణ పరమాత్మను జగద్గురువుగా భక్తులు ఆరాధిస్తారని, భగవద్గీతలో శ్రీకృష్ణుడు ధర్మమార్గాన్ని, శరణాగతి తత్వాన్ని బోధించారని తెలిపారు. శ్రీకృష్ణ జన్మదినాన్ని శ్రీ జయంతిగా కూడా పిలుస్తారని,శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా భక్తులు శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందాలని ప్రధాన అర్చకులు, స్థానాచార్యులు కాండూరి వేంకటాచార్యులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భవాని శంకర్ ఆలయ అర్చకులు మురళి కుమార్ చార్యులు శ్రీకాంతాచార్యులు, రాకేష్ కుమార్ చార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరు నాగారం గడ్డపై కదం తొక్కిన గులాబీ శ్రేణులు














ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04 (పీపుల్స్ న్యూస్)
కాకులమర్రి లక్ష్మణ్ బాబు నాయకత్వన ములుగు గడ్డపై 1000 రోజుల పాలనపై రేవంత్ రెడ్డి 420 దొంగ హామీలపై దగాకోరు పాలనపై సమర శంఖం పూరించిన బిఆర్ ఎస్ పార్టీ సైనికులు..

# మహాలక్ష్మి హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**- ఆలేరులో 500 మంది మహిళలతో గొంగిడి సునిత 'వంట--వార్పు'తో నిరసన**





యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సెప్టెంబర్ 4
మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం 'వంట--వార్పు' నిరసన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 500 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీల పంపిణీ వంటి హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకాన్ని ఆలక్ష్యం చేస్తోందని విమర్శిస్తూ గొంగిడి సునిత తోటి మహిళలతో కలిసి స్వయంగా వంట చేసి నిరసన తెలిపారు. అనంతరం మహిళలను ఉద్దేశించి ఆమె ప్రసంగిస్తూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పుష్కరాల్లోపు విస్టా కాంప్లెక్స్ నిర్మించాలి.



భద్రాచలం,సెప్టెంబర్.4,
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో విస్టా కాంప్లెక్స్‌ను పునర్నిర్మించి, గతంలో వ్యాపారం చేసిన పాత వ్యాపారస్తులకే తిరిగి దుకాణాలు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వ్యాపారస్తులు వినతిపత్రం అందజేశారు. భద్రాచలం గ్రామపంచాయతీ 1వ వార్డు సభ్యుడు చెంచు సుబ్బారావు, 3వ వార్డు సభ్యురాలు బొంత రమణ ఆధ్వర్యంలో ఈ వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వ్యాపారస్తులు మాట్లాడుతూ.. తాము గత 15 నుంచి 20 ఏళు గా విస్టా కాంప్లెక్స్‌లో వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు. రామాలయ అభివృద్ధిలో భాగంగా కాంప్లెక్స్‌ను తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో, తమకు రెండేళ్ల అగ్రిమెంట్ ఉన్నప్పటికీ ప్రభుత్వ నిర్ణయాన్ని గౌరవించి దుకాణాలను స్వచ్ఛందంగా ఖాళీ చేసి దేవస్థానానికి అప్పగించామని చెప్పారు. ఈ క్రమంలో లక్షల రూపాయల విలువైన సరుకు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న గోదావరి పుష్కరాలకు లక్షలాది మంది భక్తులు భద్రాచలానికి తరలిరానున్న నేపథ్యంలో, పుష్కరాల్లోపు నూతన కాంప్లెక్స్ నిర్మిస్తే తమకు తిరిగి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. దుకాణాలు ఉంటాయనే నమ్మకంతో అప్పులు, చిట్‌ఫండ్ల ద్వారా సరుకులు కొనుగోలు చేసి నిల్వ చేసుకున్నామని, ప్రస్తుతం దుకాణాలు లేకపోవడంతో సరుకు పాడై తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య సహకారంతో భద్రాచలం అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం తమకు ఉందన్నారు.పుష్కరాల్లోపు దేవస్థానం ఆధ్వర్యంలో నూతన విస్టా కాంప్లెక్స్‌ను వేగంగా నిర్మించి, గతంలో దుకాణాలను స్వచ్ఛందంగా అప్పగించిన పాత వ్యాపారస్తులకే రెండేళ్ల పాటు దుకాణాలు కేటాయించి న్యాయం చేయాలని మంత్రి పొంగు లేటిని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చెంచు సుబ్బా రావు, బొంతరమణతోపాటు విస్టా కాంప్లెక్స్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# అనుమానంతో భార్యను హతమార్చిన భర్త.. అరెస్ట్

**- కుటుంబ కలహాలతో దారుణం.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు: సీఐ ఓ. వెంకటేష్**



**ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 4 :** ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో జరిగిన హత్య కేసులో నిందితుడు పల్లెపు సురేష్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ముస్తాబాద్ మండలం చీకోడుకు చెందిన సురేష్ కుటుంబ కలహాలు, భార్యపై అనుమానంతో సెప్టెంబర్ 2న పదిరకు వచ్చి భార్య పల్లెపు జ్యోతిపై కత్తితో దాడి చేయడంతో ఆమె మృతి చెందింది. అడ్డుకునేందుకు ప్రయత్నించిన జ్యోతి తల్లి గండికోట ఎల్లవ్వపై కూడా దాడి చేయడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ.229/2026, ఖ/రా 103(1), 109(1) దీచీూ కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. సీఐ ఓ.వెంకటేష్ మాట్లాడుతూ కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యలను చట్టపరమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని సూచించారు.

## పాండ్య తండలో ఘనంగా పోషకాహార వారోత్సవాలు.



**చెన్నారావుపేట సెప్టెంబర్ 4 :** మండలంలోని తిమ్మరాయినిపాడు సెక్టార్ లో గల పాండ్యతండా అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషకాహార వారోత్సవాలు అంగన్వాడీ టీచర్ రాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు, నవజాత శిశువు ఎదుగుదలకు కావలసిన పౌష్టిక విలువలు కలిగిన పోషక ఆహార పదార్థాలు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు , పాలు, గుడ్లు అన్నిటిని వారికి చూపిస్తూ అందులో ఉండే విటమిన్లు, లవణాలు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంజుల రమ, ఉమ, గ్రామ సర్పంచ్ భూక్య మహబూబ్ సింగ్ రాథోడ్, గర్భిణీ స్త్రీలు మౌనిక, అనూష, మహిళలు బుజ్జి, కమల, కళ్యాణి గ్రామ కార్యదర్శి ప్రియాంక, అమృతండ పాఠశాల ఉపాధ్యాయులు బానోతు వెంకన్న, భూక్యరాజు ,చల్ల విష్ణువర్ధన్ లో పాల్గొన్నారు.

## తాగుడుకు డబ్బులు ఇవ్వలేదని కన్నతల్లిని దారుణంగా హత్య చెసినా కోడుకు



**సూర్యాపేట 04 సెప్టెంబర్ :** మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామంలో తాగుడుకు బానిసైన కుమారుడు కన్నతల్లిని రోకలిబండతో తలపై మోది హత్య చేసిన ఘటన శుక్రవారం కలకలం రేపింది. తల్లితో షేక్ సైదాబీ తో గొడవపడి మధ్యాహ్నం సమయంలో రోకలి బండతో దాడి చేసిన కుమారుడు షేక్ సుభాని. తీవ్ర గాయాలతో తల్లి అక్కడికక్కడే మృతి చెందింది భార్య ఏడాది క్రితమే వెళ్లిపోవడంతో తల్లితో కలిసి ఉంటున్న సుభానితాగుడు కోసం తరచూ తల్లిని వేధించేవాడని సమాచారం. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయం --- మంత్రి వివేక్



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 4** సమాజంలోని అన్ని వర్గాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలువురు నూతన వధూవరులను ఆశీర్వదించి,మండలంలోని పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, పెన్షన్స్, రైతు భరోసా, పారిశ్రామిక విధానం, విద్య, వైద్యానికి ఇస్తున్న ప్రాధాన్యత ఏ రాష్ట్రంలో కూడా లేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా పని చేస్తుందన్నారు. ప్రతి పక్షాల అనవసర మాటలు పట్టించుకునే స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వం లేదన్నారు. ప్రజా పాలనకు మేము కట్టుబడి ఉన్నామని వివరించారు. మాకు ప్రజల దీవెనేలే ముఖ్యమని, ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్ని నిధులు అయినా కేటాయించి అభివృద్ధి చేస్తారని వివరించారు. అంతకుముందు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు,రియల్ ఎస్టేట్ వ్యాపారి నరేందుల సతీష్, మూల కిషన్ గౌడ్ కుటుంబాల నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతకుముందు సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ పలు రకాల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం అందజేశారు. అనంతరం చందారంలో మాజీ ఏంపీపీ అన్నం మంగ చిన్నన్న,తాజా మాజీ జడ్పీటీసీ ముత్తే సత్తయ్య కుటుంబాలను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంతెన జగన్ మోహన్ రావు,కౌన్సిలర్లు రాయలింగు, రాజేంద్ర ప్రసాద్,బిరుదుల సత్యనారాయణ,గుల్లకోట సర్పంచ్ దేవమ్మ భీమయ్య, ఉప సర్పంచ్ భూపెల్లి మల్లేష్,నాయకులు పెరుగు తిరుపతి,మినుముల శాంతి కుమార్,రంజిత్ సింగ్,అమీర్,గౌస్,రషీద్,తొగరు రాజు,దమ్మ సునీల్,దండేపల్లి మాజీ ఏంపీపీ గడ్డం శ్రీనివాస్,వైస్ ఏంపీపీ ఆకుల రాజేందర్,కొండ నరేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అవినీతి, అక్రమాలే రాజ్యమేలుతున్నాయి

**- బీ.ఆర్.ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు**
**- కాకులమర్రి లక్ష్మణ్ బాబు**











**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04 (పీపుల్స్ న్యూస్)** బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ములుగు జిల్లా వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారుఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల మోసపూరిత పాలనపై బీఆర్ఎస్ నాయకులు ప్రజలను చైతన్యపరుస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం ఏటూరు నాగారం మండలంలోని మహిళలతో పాటు స్థానిక మహిళలు సైతం అధిక సంఖ్యలో తరలివచ్చారుఓడగూడెం నుంచి చేపట్టిన ర్యాలీ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపము వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర కొనసాగింది. బస్టాండ్ సమీపంలోని ధర్నా చౌక్ వద్ద మహిళలతో పాటు బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమం దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై వంటావార్పు చేపట్టి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో అభివృద్ధి శూన్యం అని అన్నారు. మహిళల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు పోతుందని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు చేసిందేమిటో నిరూపించాలని అన్నారు

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిర్లక్ష్యం చేయడానికి గల కారణాలను చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారుకాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి సీతక్కపై ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, అనేక డిక్లరేషన్లు అని చెప్పి అధికారంలోకి వచ్చారని, 33 నెలలు గడిచినా నేటికీ ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. ప్రజలకు హామీల లెక్క చెప్పాల్సిన ప్రభుత్వం గత ప్రభుత్వాన్ని తిట్టడానికే, ర్యాలీలు చేయడానికే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పే బాధ్యత కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు. ఏటూరునాగారం ప్రజలకు ఇచ్చిన హామీలపై మంత్రి సీతక్క సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ లక్ష్మణ్ బాబు గారు 10 ప్రశ్నలను సంధించారు. ఏటూరునాగారాన్ని రెవెన్యూ డివిజన్‌గా కేసీఆర్ ప్రకటించినప్పటికీ నేటికీ కార్యరూపం దాల్చలేదని, ఏజెన్సీ ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ఎందుకు పక్కన పెట్టారో చెప్పాలని పేర్కొన్నారునూతన బస్టాండ్‌తో పాటు డిపో నిర్మాణం ఎక్కడ అని ప్రశ్నించారు. ఆధునిక బస్టాండ్, డిపో నిర్మిస్తామని చెప్పి మూడేళ్లు గడిచినా శంకుస్థాపన కూడా చేయకపోవడంతో పాటు వాటికి నిధులు, టెండర్లు కూడా వేయలేదని ఆరోపించారు. గోదావరి కరకట్ట నిర్మాణం ఎప్పుడు చేపడతారో చెప్పాలని, గోదావరి వరదల్లో ప్రజల ఇళ్లు మునిగిపోతున్నాయని, ప్రతి ఏటా ఎస్టిమేట్లు మార్చడం తప్ప కరకట్ట నిర్మాణానికి ఏం చేశారని నిలదీశారు. రైతుకు గిట్టుబాటు ధర ఏమైందని, యూరియా కోసం రైతులు క్యూలలో నిలబడాల్సిన దుస్థితి ఎందుకు వచ్చిందో చెప్పాలన్నారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ లెక్కలేమైనట్టు అని విమర్శిం చారు. కమలాపూర్ ఫ్యాక్టరీపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాటం చేసిన సీతక్క, నేడు అధికారంలోకి వచ్చి 33 నెలలు గడిచినప్పటికీ ఎందుకు తెరవలేదని ప్రశ్నించారు. స్థానిక గిరిజన యువతకు ఉపాధి ఎప్పుడు అందిస్తారో చెప్పాలన్నారు. రూ.500 గ్యాస్ లెక్కలేమైనట్టు అని, ఎంతమంది మహిళలకు సబ్సిడీ అందిందో ప్రకటనలు చేయకుండా లబ్ధిదారుల జాబితా విడుదల చేయాలని కోరారు. పోడు భూముల సమస్యకు పరిష్కారం ఎప్పుడో చెప్పాలని, ఆదివాసీల జీవనాధారమైన పోడు భూముల సమస్యపై అసెంబ్లీలో ఎందుకు చర్చించరని, కేసీఆర్ హయాంలో పట్టాలిచ్చి ఆదుకుంటే మీరేం చేశారని ప్రశ్నించారు. ఐటీడీఏ నిర్వీర్యమైనప్పటికీ గిరిజన మంత్రిగా ఉండి ఐటీడీఏను బలోపేతం చేయకుండా ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పెన్షన్లతో పాటు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఎందుకు ఆగిపోయాయని నిలదీశారు. 33 నెలల పాలన తర్వాత కూడా ప్రతి సమస్యకు గత ప్రభుత్వాన్ని కారణంగా చూపడం సరైనది కాదని, కాంగ్రెస్ మోసాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ములుగు నియోజకవర్గంలో దొరలు, గడీల పాలన అనడం సరైంది కాదని, మాది "జనతా గ్యారేజ్" అని లక్ష్మణ్ బాబు పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలతో పాటు పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలపై ముందుండి పోరాడుతామని తెలిపారు. ములుగు ప్రజలను దోచుకునే నాయకులకు, సమస్యలను నిర్లక్ష్యం చేసే రాజకీయాలకు రాజకీయంగానే గట్టి రిపేర్లు చేస్తామని హెచ్చరించారు. విమర్శలు చేయడం కాదని, హామీల లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను గాల్లో వదిలి తెలంగాణలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్‌పై తమ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టే క్రమంలో ఏటూరునాగారంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, బ్యానర్లను పోలీస్ అధికారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు తొలగించడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు పన్నినా తమ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలు ఆగవని, తమకు ప్రజా మద్దతు ఉందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం వంటావార్పు వద్దకు చేరుకుని కార్యకర్తలకు, మహిళలకు వడ్డించారు. ఏదేమైనప్పటికీ ఏటూరునాగారం మండల కేంద్రంలో గులాబీ సైన్యం ఉగ్రరూతలూగింది. ఈ కార్యక్రమంలో ములుగు నియోజ కవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి, ముఖ్య నాయకులు పోరిక గోవిం ద్ నాయక్, తుమ్మ మల్లారెడ్డి, తాటి కృష్ణ, భూక్య జంపన్న, గడదాసు సునీల్ కుమార్, కాకులమర్రి శ్రీలత, ఎండి వలీ బాబా, కూనూరు అశోక్ గౌడ్, ఖాజా పాషా, ఎండి సర్దార్ పాషా, కాకులమర్రి ప్రదీప్ రావు, సప్పిడి రాంనర్సయ్య , కాక వెంకటేశ్వర్లు, అంతటి విజయ నాగరాజు, తూరం పద్మ, ఈసం స్వరూప, పోరిక సరితా శ్రీనివాస్, రామ్మూర్తి, మాదరి రామయ్య, కర్ర రవీందర్, తాడు రఘు, కుమ్మరి చంద్రబాబు, శుభల సమ్మయ్య, కుడుముల లక్ష్మీనారాయణ, చిన్నికృష్ణ, లకావత్ నరసింహ నాయక్, మసర గాని వినయ్ కుమార్, బైకాను ఓదెలు, కోళ్ల వెంకన్న, కోయిల మహేష్, కోయిల లక్ష్మి, బండి లక్ష్మి, కొమరం ధనలక్ష్మి, దనపనేని కిరణ్, జాడి బోజారావు, ఎలవర్తి శ్రీనివాసరావు, చిట్టిమల్ల సమ్మయ్య, రాజు యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు బోడా శంకర్, మాదరి రాంబాబు, ఆతుకూరి రాంబాబు, కొండగుర్ల లక్ష్మణ్, ఇట్టెం రాంబాబు, వావిలాల రాంబాబు, రామకృష్ణ, ఆనంద్, వావిలాల మోహన్, వలస సత్యం, ఏనుగు మహేష్, మోహన్ నాయక్, తుక్కాని శ్రీనివాస్, పప్పు వెంకట్ రెడ్డి, ఎండి కుర్బాన్, అలీ, ఎడ్లపల్లి నరసింహారావు, మూగల రమేష్, నిమ్మగడ్డ ప్రవీణ్ తో పాటు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విశ్వభారతి విద్యాసంస్థల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**-మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు మారాలి**
**-- విశ్వభారతి విద్యాసంస్థల అధినేత బంధారపు యాదగిరి గౌడ్**





**రామగుండం ఎన్టీపీసీ, సెప్టెంబర్ 4 (పీపుల్స్ న్యూస్)** నేటి మారుతున్న కాలానికి, ఆధునిక విద్యా విధానాలకు అనుగుణంగా నాటి తరం ఉపాధ్యాయులు కూడా మారాలని విశ్వభారతి విద్యాసంస్థల అధినేత బంధారపు యాదగిరి గౌడ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అడ్వాన్స్‌గా శుక్రవారం ఎన్టీపీసీ విశ్వభారతి హైస్కూల్‌లో విశ్వభారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్, డ్రీమ్ క్రాఫ్ట్ పాఠశాలల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కష్టపడి పనిచేసి విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు అందించిన ఉపాధ్యాయులను గుర్తించి వివిధ కేటగిరీలలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో సత్కరించారు. రాజశ్రీ, సౌజన్య, రాశి, రాజ్యలక్ష్మి, శ్యామల, మార్గరెట్, సునీత, బి. సీను తదితర ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారు. విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్, హెడ్‌మాస్టర్



తిరుపతి గౌడ్, నోయల్ జోసెఫ్, ఆశా జోసెఫ్‌ల చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులే దేశానికి వెన్నెముకలని, వారి చేతుల్లోనే భావితరాల భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. విద్యార్థుల్లో మంచి అలవాట్లు, మంచి ఆలోచనలు పెంపొందించి సమాజానికి ఉత్తమ పౌరులను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. హెడ్‌మాస్టర్ నోయల్ జోసెఫ్ మాట్లాడుతూ నేటి తరం విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పాతతరం ఉపాధ్యాయులు కూడా తమ బోధనా విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కంప్యూట ర్, సాంకేతిక యుగానికి అనుగుణంగా ఉపాధ్యాయులు నిరంత ర౦ నేర్చుకుంటూ విద్యార్థులకు బోధించాలని సూచించారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తమను తాము అప్డేట్ చేసుకుంటేనే విద్యార్థులకు నాణ్యమైన, సమకాలీన విద్యను అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

శనివారం, సెప్టెంబర్ 05, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# తెలంగాణలో అవినీతి, అక్రమాలే రాజ్యమేలుతున్నాయి










**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04 (పీపుల్స్ న్యూస్)**

తెలంగాణలో అవినీతి,అక్రమాలే రాజ్యమేలుతున్నాయని బీ.ఆర్.ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు అన్నారు. బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ములుగు జిల్లా వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల మోసపూరిత పాలనపై బీఆర్ఎస్ నాయకులు ప్రజలను చైతన్య పరుస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం ఏటూరునాగారం మండలం లోని మహిళలతోపాటు స్థానిక మహిళలు సైతం అధిక సంఖ్యలో తరలివచారు.ఓడగూడెం నుంచి చేపట్టిన ర్యాలీ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపము వరకు సుమారు మూడు కిలో మీటర్ల మేర కొనసాగింది. బస్టాండ్ సమీపంలోని ధర్నా చౌక్ వద్ద మహిళలు తో పాటు బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమం దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై వంటావార్పు చేపట్టి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనరసింహారావు మాట్లాడారు... కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో అభివృద్ధి శూన్యం అని అన్నారు. మహిళల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు పోతుందని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు చేసిందేమిటో నిరూపించాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిర్లక్ష్యం చేయడానికి గల కారణాలను చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును తెలంగాణ రాష్ట్ర ప్రజ లు గమనిస్తూనే ఉన్నారని, రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారని అన్నారు. హామీల లెక్క చెప్పకుండా ర్యాలీలెందుకు..? కాంగ్రెస్ ప్రభుత్వం,మంత్రి సీతక్కపై లక్ష్మీ నరసింహారావు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెం టీలు, 420 హామీలు, అనేక డిక్లరేషన్లు అని చెప్పి అధికారంలోకి వచ్చారని అన్నారు.33 నెలలు గడిచినా నేటికీ ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. ప్రజలకు హామీ ల లెక్క చెప్పాల్సిన ప్రభుత్వం గత ప్రభుత్వాన్ని తిట్టడానికే, ర్యాలీ లు చేయడానికే పరిమితమైందని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పే బాధ్యత కాంగ్రెస్ దేనని వారు నిప్పులు చెరిగారు.

**10 ప్రశ్నలతో మంత్రి సీతక్కకు సవాల్**

ఏటూరునాగారం ప్రజలకు ఇచ్చిన హామీలపై మంత్రి సీతక్క సమాధానం చెప్పాలని లక్ష్మీ నరసింహారావు డిమాండ్ చేస్తూ 10 ప్రశ్నలను సంధించారు. ఏటూరునాగారం ను రెవెన్యూ డివిజన్ కే సీ ఆర్ ప్రకటించినప్పటికి నేటికి కార్యరూపం దాల్చలేదని అన్నారు.ఏజెన్సీ ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ఎందుకు పక్కన పెట్టారో చెప్పాలని పేర్కొన్నారు. నూతన బస్టాండ్ తోపాటు డిపో నిర్మాణం ఎక్కడ అని అన్నారు.ఆధునిక బస్టాండ్, డిపో నిర్మిస్తామని చెప్పి మూడేళ్లు గడిచినా శంకుస్థాపన కూడా చేయక పోవటం తోపాటు వాటికి నిధులు, టెండర్లు కూడా వేయలేదని ఆరోపించారు.గోదావరి కరకట్ట ఎప్పుడు జరుగుతుందని,గోదావరి వరదల్లో ప్రజల ఇళ్లు మునిగిపోతున్నాయని, ప్రతి యేటా ఎస్టిమేట్లు మార్చడం తప్ప కరకట్ట నిర్మాణానికి ఏం చేశారని ప్రశ్నించారు. రైతుకు గిట్టుబాటు ధర ఏమైందని అన్నారు.యూరియా కోసం రైతులు క్యూలలో నిలబడాల్సిన దుస్థితి ఎందుకు వచ్చిందని అన్నారు.రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ లెక్కలేమైనట్టని అన్నారు.కమలాపూర్ ఫ్యాక్టరీ పై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాటం చేసిన సీతక్క నేడు అధికారంలోకి వచ్చి 33 నెలలుగా గడిచినప్పటికి ఎందుకు తెరవలేదని ప్రశ్నించారు.స్థానిక గిరిజన యువతకు ఉపాధి ఎప్పుడు అందిస్తారో చెప్పాలని అన్నారు. రూ.500 గ్యాస్ లెక్కలేమైనట్టని అన్నారు.ఎంతమంది మహిళలకు సబ్సిడీ అందిందని,ప్రకటనలు చేయకుండా , లబ్ధిదారుల జాబితా విడుదల చేయాలని కోరారు.పోడు పట్టాలకు పరిష్కారం ఎప్పుడో అని అన్నారు.ఆదివాసీల జీవనాధారమైన పోడు భూముల సమస్యపై అసెంబ్లీలో ఎందుకు చర్చించరని,కేసీఆర్ హయాంలో పట్టాలిచ్చి ఆదుకుంటే మీరేం చేశారని ఆయన ప్రశ్నించారు.ఐటీడీఏ నిర్వీర్యమైనప్పటికి గిరిజన మంత్రిగా ఉండి ఐటీడీఏను బలోపేతం చేయకుండా ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారని ప్రశ్నించారు. పెన్షన్లు, కళ్యాణల క్ష్మి, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పెన్షన్ల తోపాటు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఎందుకు ఆగిపోయాయని అన్నారు. 33 నెలల పాలన తర్వాత కూడా ప్రతి సమస్యకు గత ప్రభుత్వాన్ని కారణంగా చూపడం సరైనది కాదని, కాంగ్రెస్ మోసాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.

**ములుగులో జనతా గ్యారేజ్ ఉంది**

ములుగు నియోజకవర్గంలో దొరలు,గడీల పాలన అనటం సరైంది కాదని,మాది జనతా గ్యారేజ్ అని లక్ష్మీ నరసింహారావు అన్నారు.బడుగు, బలహీన వర్గాలతో పాటు పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలపై ముందుండి పోరాడుతామని తెలిపారు. ములుగు ప్రజలను దోచుకునే నాయకులకు, సమస్యలను నిర్లక్ష్యం చేసే రాజకీయాలకు రాజకీయంగానే గట్టి రిపేర్లు చేస్తామని గట్టిగ సమాధానం ఇచ్చారు.విమర్శలు చేయటం కాదని,హామీల లెక్కలు చెప్పాలని అన్నారు.

**ఫ్లెక్సీలు,బ్యానర్లు తొలగించడం సిగ్గుచేటు**

ప్రజా సమస్యలను గాల్లో వదిలి తెలంగాణలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ పై తమ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టే కార్యక్రమంలో భాగంగా ఏటూరునాగారం లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను బ్యానర్లను పోలీస్ అధికారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు తొలగించడం సిగ్గుచేటు అని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు పండిన తమ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలు ఆగవని,తమకు ప్రజా మద్దతు ఉందని అన్నారు. అనంతరం వంటావార్పు వద్ద కు చేరుకొని కార్యకర్తలకు,మహిళలకు వడ్డించారు. ఏది ఏమైనప్పటికీ ఏటన్నవరం మండల కేంద్రంలో గులాబీ సైన్యం ఉద్రూతలూగింది.ఈ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్‌బడే నాగజ్యోతి, ముఖ్య నాయకులు పోరిక గోవింద్ నాయక్,తాటి కృష్ణ,భూక్య జంపన్న,గడదాసు సునీల్ కుమార్, కాకులమర్రి శ్రీలత, కాజా పాషా,ఎండి సర్దార్ పాషా, కాకుల మర్రి ప్రదీప్ రావు, తుమ్మ మల్లారెడ్డి,కాక వెంకటేశ్వ ర్లు,అంతటి విజయ నాగరాజు, తూరం పద్మ, ఈసం స్వరూప, పోరిక సరితా శ్రీనివాస్,రామ్మూర్తి, మాదరి రామయ్య, కర్ర రవీందర్,తాడు రఘు, కుమ్మరి చంద్రబాబు,శుభల సమ్మయ్య, కుడుముల లక్ష్మీనారాయణ, చిన్నికృష్ణ, లకావత్ నరసింహ నాయక్, మసర గాని వినయ్ కుమార్, బైకాను ఓదెలు,కోళ్ల వెంకన్న, కోయిల మహేష్, కోయిల లక్ష్మి, బండి లక్ష్మి,కొమరం ధనలక్ష్మి, దనపనేని కిరణ్,జాడి బోజారావు, ఎలవర్తి శ్రీనివాసరావు, చిట్టిమల్ల సమ్మయ్య,రాజు యాదవ్ ,గ్రామ కమిటీ అధ్యక్షులు బోడా శంకర్,మాదరి రాంబాబు, ఆతుకూరి రాంబాబు, కొండగుర్ల లక్ష్మణ్, ఇట్టెం రాంబాబు, వావిలాల రాం బాబు, రామకృష్ణ, ఆనంద్, వావిలాల మోహన్, వలస సత్యం, ఏనుగు మహేష్,మోహన్ నాయక్,తుక్కాని శ్రీనివాస్, పప్పు వెంక ట్ రెడ్డి, ఎండి కుర్బాన్, అలీ,ఎడ్లపల్లి నరసింహారావు, మూగల రమేష్, నిమ్మగడ్డ ప్రవీణ్తోపాటు మండల బిఆర్ఎస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు,ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అర్ధరాత్రి పోలీస్ విధులపై అదనపు ఎస్పీ ఆకస్మిక తనిఖీ...

- పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్, బీట్ సిబ్బంది విధుల పరిశీలన...
- అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్....





**మెదక్ సెప్టెంబర్ 04**

రాత్రి వేళల్లో పోలీసు సిబ్బంది నిర్వహిస్తున్న పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్, బీట్ డ్యూటీలను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో పర్యటించి విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరును పరిశీలించారు.

ప్రధాన రహదారులు, కూడళ్లు, జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచాలని అదనపు ఎస్పీ ఆదేశించారు. అనుమానితుల వివరాలను ఫింగర్‌ప్రింట్ ఆధారిత పాపిలాన్ డివైస్ ద్వారా పరిశీలించాలని సూచించారు. వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లాడ్జీలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కొత్తగా బస చేస్తున్న వారి వివరాలను పరిశీలించాలని సూచించారు. బీట్ సిబ్బంది తమ పరిధిలోని కాలనీలు, ప్రధాన కూడళ్లు, రహదారుల్లో విస్తృతంగా పర్యటిస్తూ నేరాల నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. దొంగతనాలు, ఇతర ప్రాపర్టీ నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు చర్యలతో నేరాలను అరికట్టాలని అదనపు ఎస్పీ ఆదేశించారు. విధుల్లో ఉన్న సిబ్బంది బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు చేపడుతోందని అదనపు ఎస్పీ తెలిపారు.

# బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు

**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 4:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పిండప్రదానం చేసిన పలువురు బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్. రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ యాక్ట్-1861 ప్రకారం సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు పోలీసుల అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగించరాదని స్పష్టం చేశారు.ప్రజలు పోలీసుల నిబంధనలు పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఎస్సై ఎన్.రమేష్ కోరారు.

# వేంసూర్ మండలంలో పేకాటరాయుళ్ళు అరెస్టు

**ఖమ్మం సెప్టెంబర్ 4**



ఖమ్మం జిల్లా వేంసూరు మండలంలో విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై ప్రదీప్ సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరంపై దాడి చేశారు. ఎస్ఐ ప్రదీప్ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధి లోని రాయుడుపాలెం గ్రామం గుట్ట పక్కన ఖాళీ ప్రదేశంలో కంచర్ల వెంకటేశ్వరావు, జయం శ్రీహ రి ఆధ్వర్యంలో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీ య సమాచారం మేరకు తన సిబ్బందితో దాడి చేశారని ఆ ప్రదేశంలో యర్రా శ్రీనివాసరావు, శ్రీను షేక్ నజీర్ పాషా పట్టుపడగా కంచర్ల వెంకటే శ్వరరావు జయం, పామర్తి శ్రీహరి షేక్ సలీం, తాపీ సత్యం, నాగిరెడ్డి, మహేష్ పారిపోయారని , వారి వద్ద నుండి 52 పేక ముక్కలు, రూ 3200 ల నగదు, నాలుగు ద్విచక్ర వాహనములు, మూడు సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకొని, 8 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

- మండపాల నిర్వాహకులకు ఐడీఏ బొల్లారం పోలీసుల సూచనలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్న హెచ్చరిక









**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 4 (పీపుల్స్ న్యూస్)**

రానున్న గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ఐడీఏ బొల్లారం పోలీసుల ఆధ్వర్యంలో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల ఏర్పాటుతో పాటు ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాలపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.మండపాల నిర్వాహకులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి పోలీస్ శాఖకు తప్పనిసరిగా సమాచారం అందించాలని సూచించారు. మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిమజ్జనం తేదీ, సమయం, ప్రదేశం, ఊరేగింపు మార్గానికి సంబంధించిన పూర్తి వివరాలను ముందుగానే తెలియజేయాలని స్పష్టం చేశారు.రహదారులపై ప్రజలు, వాహనాలు, అత్యవసర సేవలకు ఆటంకం కలిగించే విధంగా మండపాలు ఏర్పాటు చేయరాదని సూచించారు. విద్యుత్ వైరింగ్‌ను అర్హత కలిగిన ఎలక్ట్రిషియన్‌తో ఏర్పాటు చేయించి, షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద నిర్వాహకులు లేదా వాలంటీర్లు నిరంతరం అందుబాటులో ఉండాలని, రద్దీ నియంత్రణతో పాటు భద్రతను పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైన చోట సీసీ కెమెరాలు, తగిన వెలుతురు, విద్యుత్ బ్యాకప్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. డీజేలకు నోఅధిక శబ్దం చేసే డీజేలు, సౌండ్ సిస్టమ్‌లను వినియోగించరాదని పోలీసులు స్పష్టం చేశారు. అనుమతించిన సమయం, నిర్దేశిత శబ్ద పరిమితుల్లోనే లౌడ్‌స్పీకర్లను వినియోగించాలని సూచించారు.ఊరేగింపులను పోలీస్ శాఖ అనుమతించిన తేదీ, సమయం, మార్గంలోనే నిర్వహించాలని, నిమజ్జనాన్ని నిర్ణయించిన ప్రదేశంలోనే చేపట్టాలని తెలిపారు. పోలీస్, మున్సిపల్ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించి మతసామరస్యాన్ని కాపాడేందుకు సహకరించాలని ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్ మండపాల నిర్వాహకులకు సూచించారు.

# చిన్ని కన్నయ్య అడుగులతో ఆనందాల వెల్లువ



కృష్ణాష్టమి సందర్భంగా చిన్ని కన్నయ్య ముద్దు ముద్దు అడుగులేస్తూ, అంబా డుతూ ఇంటిల్లిపాదిని ఆనందంతో నింపుతున్నాడు. ఆ బుడిబుడి అడుగుల్లో అమాయకత్వం, ఆ చిరున వ్వులో దివ్యమైన కృష్ణ తేజస్సు కనిపిస్తు న్నాయి. చిన్నారి కృష్ణుడి రూపంలో ప్రతి హృదయం భక్తి భావంతో పరవశిస్తోంది. వెన్నముద్దలా ముద్దొచ్చే ఆ రూపం అందరి మనసులను దోచుకుంటోంది. వేణుగా నంలా మధుర మైన నవ్వులతో, అల్లరి చేష్టలతో అందరికీ అపారమైన సంతోషాన్ని పంచుతున్నాడు. ఇలాంటి పవిత్రమైన కృష్ణాష్టమి రోజున శ్రీకృష్ణుని ఆశీస్సులు ప్రతి కుటుంబం పై కురవాలని, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, ఆనందం, శాంతి, సౌభాగ్యా లు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు!

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక
శనివారం,
సెప్టెంబర్ 05, 2026



# మంధానకు ఇంకెప్పుడు కెప్టెన్సీ ఇస్తారు...?

## • మాజీ కెప్టెన్ డయానా ఎడుల్జీ డిమాండ్

మహిళల ఆసియా కప్‌లో హాంకాంగ్‌పై 124 పరుగులతో చెలరేగి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా స్మృతి మంధాన నిలిచింది. ఈ రికార్డుల పర్వం వేళ భారత మహిళల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ డయానా ఎడుల్జీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైస్ కెప్టెన్‌గా ఉన్న 30 ఏళ్ల స్మృతి మంధానను తక్షణమే టెస్టులు, వన్డేలు, టీ20లు అనే తేడా లేకుండా మూడు ఫార్మాట్లలోనూ భారత జట్టుకు పూర్తిస్థాయి కెప్టెన్‌గా ప్రకటించాలని అమితా శర్మ నేతృత్వంలోని జాతీయ ఎంపిక కమిటీని కోరారు. ప్రస్తుత సారథి హర్మన్‌ప్రీత్ కౌర్‌ను జట్టు నుంచి తొలగించాలని తాను అనడం లేదని, కానీ ఆమె వయసు ఇప్పటికే 37 ఏళ్లకు చేరిందని డయానా గుర్తు చేశారు. హర్మన్ నుంచి కెప్టెన్సీ ఒత్తిడిని తొలగిస్తే ఆమె స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసి మిడిల్ ఆర్డర్‌లో పరుగులు సాధించగలదని అభిప్రాయపడ్డారు. "మనం ప్రతిసారీ ఓపెనర్లపైనే ఆధారపడలేం కదా. మిడిల్ ఆర్డర్‌లో హర్మన్ ఫామ్ జట్టు విజయాలకు ఎంతో ముఖ్యం. అందుకే స్మృతికి కెప్టెన్సీ ఇచ్చి, హర్మన్‌ను సీనియర్ ప్లేయర్‌గా కొనసాగించాలి" అని డయానా విశ్లేషించారు. ప్రస్తుతం స్మృతి మంధాన మంచి ఫామ్‌తో పాటు పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉందని, నాయకత్వ బాధ్యతలు చేపట్టడానికి ఇది సరైన సమయమని డయానా పేర్కొన్నారు. స్మృతి సుదీర్ఘకాలం కెప్టెన్‌గా ఉండే అవకాశం ఉంటుందని, ఆమెకు డిప్యూటీగా జెమీమా రోడ్రిగ్స్ లేదా షఫాలీ వర్మలను వైస్ కెప్టెన్లుగా నియమించి భవిష్యత్ సారథులుగా తీర్చిదిద్దవచ్చని సూచించారు. కనీసం పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనైనా స్మృతికి కెప్టెన్సీ ఇచ్చి, టెస్టుల్లో హర్మన్‌ను కొనసాగించినా పర్లేదని ఆమె అభిప్రాయపడ్డారు. కాగా, కెప్టెన్సీకి తాను సిద్ధంగానే ఉన్నానని స్మృతి ఇప్పటికే ప్రకటించడం గమనార్హం. మరోవైపు మిథాలీ రాజ్ ఆల్‌టైమ్ పరుగుల రికార్డును మంధాన అధిగమించడంపై మిథాలీ కూడా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఒక సాధారణ క్రీడాకారిణిగా కెరీర్ ప్రారంభించి అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా స్మృతి ఎదిగిన తీరును చూశా. నా రికార్డును దాటి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన మహిళా క్రికెటర్‌గా ఆమె నిలవడం సంతోషంగా ఉంది" అని మిథాలీ పోస్ట్ చేశారు.



# మహిళల ఆసియాకప్‌లో భారత్ జోరు..



## హాంకాంగ్‌పై 137 పరుగుల తేడాతో విక్టరీ

మహిళల ఆసియాకప్ 2026లో భారత్ వరుసగా రెండో విజయం సాధించింది. గురువారం దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచులో హాంకాంగ్‌ను 137 పరుగుల తేడాతో చిత్తు చేసింది. భారత ఓపెనర్ స్మృతి మంధాన రికార్డు సెంచరీతో టీమిండియా ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 193/5 రన్స్ చేసింది. అనంతరం హాంకాంగ్‌ను 56 పరుగులకు ఆలౌట్ చేసింది. దీంతో గ్రూప్-ఏలో అగ్రస్థానంలో నిలిచింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు మంధాన, షఫాలీ వర్మ (28) శుభారంభం అందించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు వేగంగా పరుగులు జోడించి జట్టుకు బలమైన పునాది వేశారు. 8 ఓవర్లలో 74 పరుగులు జోడించారు. షఫాలీ అవుటైన తర్వాత కూడా మంధాన తన దాడిని కొనసాగించింది. ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లతో మంధాన స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. హాంకాంగ్ బౌలర్లను ఊచకోత కోస్తూ.. ఆమె కేవలం 64 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సర్లతో 124 పరుగులు చేసింది. ఆరంభంలో కాస్త నిలకడగా ఆడినా, కుదురుకున్నాక హ్యాట్రిక్ సిక్సర్లు బాది స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. మంధాన రాణించినా మిగతా బ్యాటర్లు పెద్ద స్కోర్లు చేయలేకపోయారు. ప్రతికా రావల్ (10), రిచా ఘోష్ (11), హర్మన్ ప్రీత్ కౌర్ (10) విఫలమయ్యారు. దీంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 193 పరుగుల భారీ స్కోరు సాధించింది. 194 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన హాంకాంగ్ జట్టుకు భారత బౌలర్లు చుక్కలు చూపించారు. నందిని శర్మ ఆరంభంలోనే వికెట్ తీసి హాంకాంగ్ పతనాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత స్పిన్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ, ప్రేమా రావత్, శ్రీ చరణిలు వరుస వికెట్లతో విరుచుకుపడటంతో హాంకాంగ్ కోలుకోలేకపోయింది. కేవలం 36 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన ఆ జట్టు, చివరి ఆరు వికెట్లను కేవలం 18 బంతుల వ్యవధిలోనే కోల్పోయి 16.2 ఓవరలలో 56 పరుగులకే ఆలౌటైంది. భారత్ 137 పరుగుల తేడాతో విజయాన్ని నమోదు చేసింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ అత్యుత్తమంగా రాణించి కేవలం 9 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టింది. ఆమెకు తోడుగా నందిని శర్మ (2/6), ప్రేమా రావత్ (2/12), శ్రీ చరణి (2/16) తలో రెండు వికెట్లు తీసి హాంకాంగ్ పతనాన్ని శాసించారు. ఈ విజయంతో భారత జట్టు గ్రూప్-ఏలో అగ్రస్థానాన్ని పదిలం చేసుకుంది. ఈ టోర్నీలో తమ తదుపరి మ్యాచులో భారత్.. సెప్టెంబర్ 5న పాకిస్థాన్‌తో తలపడనుంది.

# టీ20 క్రికెట్‌లో శ్రీ చరణి అరుదైన ఫీట్!



దుబాయ్ వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్ 2026లో భారత జట్టు తన జోరును కొనసాగిస్తోంది. దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 137 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణులు అన్ని విభాగాల్లోనూ అద్భుత ప్రదర్శన కనబరిచారు. ముఖ్యంగా యువ బౌలర్, తెలుగు తేజం శ్రీ చరణి తన అద్భుతమైన బౌలింగ్‌తో ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 193 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. అనంతరం 194 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన హాంకాంగ్ జట్టు భారత బౌలర్ల ధాటికి తట్టుకోలేకపోయింది. ముఖ్యంగా శ్రీ చరణి తన స్పెల్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టింది. తన అద్భుతమైన బౌలింగ్‌తో హాంకాంగ్ పతనాన్ని శాసించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ మ్యాచ్‌లో కేవలం 3.2 ఓవర్లు బౌలింగ్ చేసిన శ్రీ చరణి, 16 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టింది. ఈ ప్రదర్శనతో ఆమె ఒకే క్యాలెండర్ ఇయర్‌లో భారత మహిళల జట్టు తరఫున అత్యధిక టీ20 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకుంది. 2026 క్యాలెండర్ ఇయర్‌లో చరణి ఇప్పటివరకు మొత్తం 31 వికెట్లు పడగొట్టింది. ఈ క్రమంలో 2024లో 30 వికెట్లు తీసిన దీప్తి శర్మ రికార్డును ఆమె అధిగమించింది. ప్రస్తుతం ఈ జాబితాలో స్పిన్నర్ పూనమ్ యాదవ్ అగ్రస్థానంలో ఉంది. ఆమె 2018లో 35 వికెట్లు తీసి ఈ రికార్డును నెలకొల్పింది. చరణి ప్రస్తుత ఫామ్ చూస్తుంటే, ఈ ఏడాది ముగిసేలోపు పూనమ్ యాదవ్ రికార్డును కూడా బద్దలు కొట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# అంతర్జాతీయ క్రికెట్ స్మృతి మంధాన రికార్డులు



భారత మహిళల క్రికెట్ స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన .. ఆసియాకప్ 2026లో సెంచరీతో అంతర్జాతీయ క్రికెట్‌లో రికార్డుల బూజు దులిపేసింది. ఎన్నో ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న రికార్డులను ఆమె తన ఒక్క ఇన్నింగ్స్‌తో బ్రేక్ చేసింది. దుబాయ్ వేదికగా హాంకాంగ్‌తో జరిగిన మహిళల ఆసియా కప్ 2026 మ్యాచ్‌లో 124 పరుగులు చేసింది మంధాన. దీంతో భారత మాజీ సారథి మిథాలీ రాజ్ పేరిట ఉన్న అత్యధిక పరుగుల రికార్డును అధిగమించింది. మిథాలీ అంతర్జాతీయ క్రికెట్‌లో సాధించిన 10,868 పరుగుల మైలురాయిని దాటి, ప్రస్తుతం 10,880 పరుగులతో ప్రపంచంలోనే అత్యధిక పరుగులు చేసిన మహిళా క్రికెటర్‌గా అగ్రస్థానంలో నిలిచింది.కేవలం పరుగుల రికార్డే కాకుండా, అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో అత్యధిక సెంచరీల రికార్డును కూడా స్మృతి మంధాన తన ఖాతాలో వేసుకుంది. హాంకాంగ్‌తో సెంచరీతో తన శతకాల సంఖ్యను మంధాన 18కి పెంచుకుంది. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మెగ్ లాన్నింగ్ (17 సెంచరీలు)ను అధిగమించి అగ్రస్థానంలో నిలిచింది. మహిళల క్రికెట్‌లో పదివేల పరుగుల క్లబ్‌లో ఉన్న సూజీ బేట్స్, చార్లెట్ ఎడ్వర్డ్స్, స్టెఫానీ టైలర్ వంటి క్రికెటర్ల సరసన నిలిచిన మంధాన, అత్యంత వేగంగా ఈ ఘనత సాధించి భారత్ గర్వపడేలా చేసింది. అంతేకాకుండా మహిళల టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 4 వేర్వేరు క్యాలెండర్ సంవత్సరాలలో 500కు పైగా పరుగులు సాధించిన తొలి క్రికెటర్‌గా మంధాన నిలిచింది. 2026కు ముందు, ఆమె 2018, 2022, 2024 సంవత్సరాలలో ఈ మైలురాయిని అధిగమించింది.

# భారత్ - జపాన్ మధ్య చారిత్రాత్మక పోరు..



భారత్-జపాన్ దేశాల మధ్య దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని క్రికెట్ మైదానంలో ప్రత్యేక రీతిలో జరుపుకోనున్నారు. భారత పురుషుల క్రికెట్ జట్టు జపాన్‌తో ఓ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఆడనుంది. ఇటువంటి అంతర్జాతీయ మ్యాచ్‌లో ఈ రెండు జట్లు తలపడటం ఇదే మొదటిసారి కావడం ఈ మ్యాచ్‌ను చారిత్రాత్మకంగా నిలుపుతోంది. సుజుకి కప్ సెప్టెంబర్ 22, 2026న టోచిగి ప్రిఫెక్చర్‌లోని సానో అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుంది. జపాన్ క్రికెట్ అసోసియేషన్, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈ ప్రత్యేక మ్యాచ్‌ను ప్రకటించాయి. భారత పురుషుల క్రికెట్ జట్టు ఈ నెలలో ఆసియా క్రీడల కోసం జపాన్‌కు వెళ్లనుంది, కానీ దానికి ముందు జరిగే ఈ మ్యాచ్ చాలా ప్రత్యేకమైనది. టీమిండియా జపాన్‌తో తొలిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడనుంది. ప్రపంచంలోని అత్యంత బలమైన క్రికెట్ జట్లలో ఒకటైన భారత్, జపాన్‌లో క్రికెట్‌కు కొత్త రూపునివ్వడంలో కీలక పాత్ర పోషించగలదు. జపాన్ క్రికెట్ అసోసియేషన్ ఆ దేశంలో క్రికెట్‌ను అభివృద్ధి చేయడానికి, దాని ప్రాచుర్యాన్ని పెంచడానికి చాలా కాలంగా కృషి చేస్తోంది. అందువల్ల భారత జట్టుతో జరిగే మ్యాచ్ స్థానిక ఆటగాళ్లకు, క్రికెట్ అభిమానులకు ఓ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. భారత్, జపాన్ మధ్య జరిగే ఈ మ్యాచ్ 'స్పోర్ట్ 75' చొరవలో భాగంగా జరిగే తొలి ఈవెంట్. క్రీడల ద్వారా ఇరు దేశాల మధ్య ప్రజల సంబంధాలను, సహకారాన్ని ప్రోత్సహించడమే ఈ చొరవ లక్ష్యం. 2036 ఒలింపిక్, పారాలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలన్న భారత ఆకాంక్షను కూడా పరిగణనలోకి తీసుకుంటూ, క్రీడా రంగంలో పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు భారత్, జపాన్ అగ్ర నాయకత్వం మధ్య కుదిరిన ఒప్పందంలో ఈ చొరవ ఒక భాగం.ఈ మ్యాచ్ భారత క్రికెట్‌కు ఓ ముఖ్యమైన సందర్భమని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా అభివర్ణించారు. జపాన్‌లో భారత జట్టు పాల్గొనడం కొత్త ప్రేక్షకులను చేరుకోవడానికి ఓ అవకాశమని ఆయన అన్నారు. భారత్, జపాన్‌ల మధ్య ఉన్న చిరకాల స్నేహ సంబంధాలను ప్రస్తావిస్తూ, ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవ వేడుకల్లో క్రికెట్ పాల్గొనడం ప్రత్యేక ప్రాముఖ్యతను సంతరించుకుందని సైకియా అన్నారు. క్రికెట్‌ను దాని సాంప్రదాయ ప్రాంతాలకు మించి తీసుకువెళ్లాల్సిన బాధ్యతను బీసీసీఐ అర్థం చేసుకుందని.. అక్కడ ఈ క్రీడను బలోపేతం చేయడానికి జపాన్ క్రికెట్ అసోసియేషన్‌తో కలిసి పనిచేస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు.జపాన్ క్రికెట్ అసోసియేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) నవోకి మియాజీ.. భారత జట్టుకు జపాన్ ఆహ్వానం అందడాన్ని తమ సంస్థకు ఓ చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. ఆయన బీసీసీఐకి దాని మద్దతుకు కృతజ్ఞతలు తెలుపుతూ, భారత క్రికెట్ అభిమానులు జపాన్‌కు తరలివస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మియాజీ స్థానిక జపనీయులకు కూడా ఈ మ్యాచ్‌ను వీక్షించి, తమ జట్టుకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జపాన్ ఆటగాళ్లకు, భారత్ వంటి బలమైన జట్టుతో ఆడటం అంతర్జాతీయ స్థాయిలో తమను తాము పరీక్షించుకోవడానికి ఓ గొప్ప అవకాశం అవుతుంది.మరోవైపు ఆసియా గేమ్స్ 2026 టోర్నీకి టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ దూరంగా ఉండనున్నాడు. ఈ విషయాన్ని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ టోర్నీలో భారత పురుషుల క్రికెట్ జట్టుకు బీసీసీఐ సీఓఈ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ ప్రధాన కోచ్‌గా వ్యవహరిస్తాడని గురువారం ప్రకటించింది. జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా జరగనున్న ఆసియా గేమ్స్‌కు భారత బృందాన్ని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ గురువారం వెల్లడించింది. మొత్తం 768 మంది సభ్యులతో కూడిన భారత బృందంలో 503 మంది క్రీడాకారులు, 246 మంది అధికారులు, సహాయక సిబ్బంది, 19 మంది కంటింజెంట్ సిబ్బంది ఉన్నారు. ఆసియా గేమ్స్ నుంచి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు విశ్రాంతి ఇచ్చారు. అప్‌కమింగ్ సిరీస్‌ల కోసం గంభీర్‌కు రెస్ట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ 27 నుంచి వెస్టిండీస్‌తో భారత్ వైట్‌బాల్ సిరీస్ ఆడనుంది. గంభీర్ గైర్హాజరీలో వీవీఎస్ లక్ష్మణ్ జట్టును పర్యవేక్షించనున్నాడు. గంభీర్ సపోర్ట్ టీమ్ కూడా ఈ ఆసియా గేమ్స్‌కు దూరంగా ఉండనుంది.వీవీఎస్ లక్ష్మణ్‌కు సునీల్ జోషి, హృషీకేశ్ కనిత్కర్, శుభదీప్ ఘోష్ సపోర్ట్ స్టాఫ్‌గా వ్యవహరిస్తారు. మహిళల జట్టుకు అమోల్ ముజుందార్ హెడ్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. ఇటీవలే జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లోనూ లక్ష్మణ్ భారత జట్టుకు కోచ్‌గా సేవలందించాడు. ఇంగ్లండ్‌తో వైట్‌బాల్ సిరీస్ అనంతరం గంభీర్‌కు విశ్రాంతి ఇవ్వగా.. లక్ష్మణ్ బాధ్యతలు చేపట్టారు. ఆసియా గేమ్స్‌లో భారత పురుషుల, మహిళల జట్లు డిఫెండింగ్ ఛాంపియన్లుగా బరిలోకి దిగుతున్నాయి. చైనా వేదికగా 2022 హాంగ్‌జౌ ఆసియా గేమ్స్‌లో రెండు జట్లు స్వర్ణ పతకాలు సాధించాయి. అప్పుడు పురుషుల జట్టుకు రుతురాజ్ గైక్వాడ్ సారథ్యం వహించగా.. మహిళల జట్టును హర్మన్‌ప్రీత్ కౌర్ నడిపించింది.

# నా రిటైర్మెంట్ దగ్గరపడిందేమో : తాప్సీ



ప్రముఖ కథానాయిక తాప్సీ కొంత కాలంగా పూర్తిగా బాలీవుడ్ పైనే దృష్టి సారించిన సంగతి తెలిసిందే. తాప్సీ ప్రధాన పాత్రలో నటించిన సస్పెన్స్ యాక్షన్ థ్రిల్లర్ 'గాంధారి' ఈరోజు నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. దేవాశిష్ మఖీజా దర్శకత్వంలో, కనికా ధిల్లాన్ నిర్మించిన ఈ చిత్రంలో ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటూ తన బిడ్డ కోసం పోరాడే పవర్‌ఫుల్ తల్లి పాత్రలో తాప్సీ కనిపించారు. ఇష్వాక్ సింగ్, జతిన్ సర్నా, స్వస్తికా ముఖర్జీ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం విడుదలై మంచి స్పందన పొందుతున్న తరుణంలో... తాప్సీ ఇండస్ట్రీ ధోరణిపై చేసిన కొన్ని సంచలన వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తాప్సీ... ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో వస్తున్న కొన్ని రకాల సినిమాలు, మార్కెట్ ధోరణిలను చూస్తుంటే తనకు నటనకు స్వస్తి చెప్పాలనే ఆలోచన వచ్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కథల ఎంపికలో నాణ్యత, ప్రమాణాలు తగ్గించుకుని సినిమాలు చేయాల్సిన పరిస్థితి వస్తే, నటించడం మానేసి ప్రశాంతంగా రిటైర్ అవ్వడమే తనకు ఇష్టమని తేల్చి చెప్పారు. గత కొన్ని నెలలుగా థియేటర్లలోకి వస్తున్న చిత్రాల తీరును గమనించి, "నా రిటైర్మెంట్ సమయం దగ్గరపడిందేమో" అని తన కుటుంబ సభ్యులతో కూడా సరదాగా వ్యాఖ్యానించినట్లు తెలిపారు.

తనకు నటనపై ఎంతో ప్రేమ ఉన్నప్పటికీ, ఎలాంటి స్క్రిప్ట్‌నైనా ఓకే చేసేంత గుడ్డి ప్రేమ మాత్రం కాదని తాప్సీ స్పష్టం చేశారు. మార్కెట్ ట్రెండ్స్ మారుతుంటాయని, కానీ మనం చేసే సినిమాలు చరిత్రగా మిగిలిపోతాయని చెప్పారు. పదేళ్ల తర్వాత తన ఫిల్మోగ్రఫీని తిరిగి చూసుకుంటే తనకైనా, తన అభిమానులకైనా సిగ్గుచేటుగా అనిపించకూడదనేది తన తాపత్రయమని వెల్లడించారు. కష్టపడి సంపాదించుకున్న గుర్తింపును కాపాడుకునేందుకు, తన ప్రమాణాలకు తగిన కథలనే ఎంచుకుంటానని ఆమె స్పష్టం చేశారు.

## తొలిసారి 'హారర్ కామెడీ' బాటలో మాస్ మహారాజా



బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట మొదలైతే ఎలా ఉంటుందో మాస్ మహారాజా రవితేజ మరోసారి నిరూపించారు. ఇటీవల విడుదలైన 'ఇరుముడి' చిత్రం ఘనవిజయం సాధించి థియేటర్లలో కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఈ చిత్రం తాజాగా రూ. 200 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టింది. ఈ బ్లాక్‌బస్టర్ విజయాన్ని పురస్కరించుకుని చిత్ర బృందం విడుదల చేసిన ప్రత్యేక పోస్టర్ సైతం అభిమానులను విశేషంగా ఆకర్షిస్తోంది. సినిమా ఆరంభంలో బేబీ నక్షత్ర, రవితేజ, ప్రియా భవానీ శంకర్‌లపై చిత్రీకరించిన అన్‌సీన్ స్టిల్‌ను చిత్ర దర్శకుడు శివ నిర్వాణ పంచుకుంటూ సక్సెస్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న రవితేజ, తన భవిష్యత్ ప్రాజెక్టుల విషయంలో వేగాన్ని పెంచడమే కాకుండా ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే సరికొత్త పంథాను ఎంచుకుంటున్నారు. ఎప్పుడూ రొటీన్ మాస్, కమర్షియల్ ఫార్ములాకే పరిమితం కాకుండా, కెరీర్‌లోనే మునుపెన్నడూ చేయని వినూత్న ప్రయోగాలకు శ్రీకారం చుడుతున్నారు. ఈ సరికొత్త ప్రయాణంలో భాగంగా టాలీవుడ్‌లో వైవిధ్యమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న వివేక్ ఆత్రేయతో రవితేజ చేతులు కలిపారు. 'సరిపోదా శనివారం' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత వివేక్ ఆత్రేయ సిద్ధం చేసిన కథ రవితేజను అమితంగా ఆకట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రవితేజ తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఎన్నడూ టచ్ చేయని 'హారర్ కామెడీ' జోనర్‌లోకి తొలిసారిగా అడుగుపెడుతుండటం సినీ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. సాధారణంగా మాస్ యాక్షన్, ఫ్యామిలీ డ్రామా, క్రైమ్ థ్రిల్లర్లతో పాటు పక్కా ఎంటర్‌టైనర్లలో రవితేజ తన మార్క్ చూపించారు. అయితే ప్రేక్షకులను భయపెడుతూనే కడుపుబ్బా నవ్వించే హారర్ కామెడీ తరహా పాత్రను ఆయన ఇంతవరకు చేయలేదు. వివేక్ ఆత్రేయ మార్క్ విలక్షణమైన స్క్రీన్‌ప్లే, రవితేజ అసమానమైన ఎనర్జీ, టైమింగ్ తోడైతే వెండితెరపై నవ్వుల విందు గ్యారెంటీ అని



## చిరంజీవి 'కాకా'.. సెప్టెంబర్ 7 నుంచి హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా' సినిమా షూటింగ్‌పై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రం తదుపరి షెడ్యూల్ సెప్టెంబర్ 7 నుంచి హైదరాబాద్‌లో ప్రారంభం కానున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. చిరంజీవి సహా ప్రధాన తారాగణం పాల్గొనే ఈ షెడ్యూల్ సుదీర్ఘంగా, అత్యంత కీలకమని చిత్రబృందం తెలిపింది.

ఈ మేరకు చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ సోషల్ మీడియా వేదికగా, ""కాకా' సెప్టెంబర్ 7 నుంచి మళ్లీ యాక్షన్‌లోకి దిగుతోంది. మెగాస్టార్ చిరంజీవి గారు, ప్రధాన తారాగణం పాల్గొనే సుదీర్ఘమైన, కీలకమైన షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది" అని పోస్ట్ చేసింది. దీంతోపాటు సినిమాను 2027 జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మరోసారి స్పష్టం చేసింది.ఇటీవలే చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన 'కాకా' టైటిల్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో చిరంజీవి రావులపాలెంలోని 'అమ్మాజీ ఆక్వా ఇండస్ట్రీస్'లో సూపర్‌వైజర్ సత్యంగా కనిపించారు. రొయ్యల చెరువులో పడిపోయిన తాళం చెవిని ఒక భారీ విద్యుదయస్కాంతంతో బయటకు తీయగా, దానితో పాటు తుపాకులు, ఇతర ఆయుధాలు రావడం టీజర్‌పై ఆసక్తిని పెంచింది. తాళం చెవికి ఉన్న 'ఐ లవ్ డాడ్' కీచైన్ సినిమాలో బలమైన భావోద్వేగ అంశం కూడా ఉందని సూచించింది. సినిమా వర్గాల నుంచి వస్తున్న సమాచారం ప్రకారం, ఈ చిత్రంలోని ఇంటర్వెల్ యాక్షన్ సీక్వెన్స్ అద్భుతంగా ఉండబోతోందని తెలుస్తోంది. ఇటీవల చిత్రీకరించిన ఈ ఫైట్, సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని, యాక్షన్, ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అంశాలు సమపాళ్లలో ఉన్నాయని చిత్రబృందం నమ్మకంతో ఉంది. ఇప్పటికే ఫస్టాఫ్ ఎడిటింగ్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి.ఈ భారీ చిత్రంలో అనశ్వర రాజన్, నివేదా పేతురాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో చిరంజీవి, బాబీ కాంబినేషన్‌లో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' బ్లాక్‌బస్టర్ విజయం సాధించడంతో 'కాకా'పై అభిమానుల్లో, సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.

## 'ఆర్‌సీ 17'కి అంతా సిద్ధం?




బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వచ్చిన 'పెద్ది' చిత్రం రూ. 400 కోట్లకు పైగా వసూళ్లతో అఖండ విజయం సాధించిన జోష్‌లో ఉన్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, తన తదుపరి ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు సిద్ధమయ్యారు. 'రంగస్థలం' వంటి చారిత్రాత్మక ఇండస్ట్రీ హిట్ తర్వాత క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో రానున్న '=జ17' ముహూర్తపు వేడుకలను రాబోయే దసరా పండుగ సందర్భంగా నిర్వహించి, నవంబర్ నుంచి మైత్రీ మూవీ మేకర్స్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనుంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా రష్మిక మందానా, రుక్మిణి వసంత్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకున్న రూటెడ్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' ఇటీవలే బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని అందుకుంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో మెరిసిన ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎ.ఆర్. రెహమాన్ అందించిన స్వరాలు ప్రాణంగా నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా రూ. 400 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను కొల్లగొట్టి 'పెద్ది' చరణ్ కెరీర్లోనే సోలో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ భారీ విజయం అందించిన జోష్‌తో ఉన్న రామ్ చరణ్ తన నెక్ట్స్ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. గతంలో సుకుమార్–రామ్‌చరణ్ కాంబినేషన్లో వచ్చిన 'రంగస్థలం' బాక్సాఫీస్ వద్ద ఎన్ని రికార్డుల్ని క్రియేట్ చేసిందో తెలిసిందే. చిట్టిబాబు పాత్రలో రామ్ చరణ్ ఒదిగిపోయిన తీరు, సుకుమార్ అద్భుత దర్శకత్వ ప్రతిభ వెండితెరపై ఒక క్లాసిక్‌గా నిలిచాయి. ఆ ఇండస్ట్రీ హిట్ తర్వాత వీరిద్దరి కలయికలో రానున్న క్రేజీ ప్రాజెక్ట్ '=జ17'పై మొదటి నుంచే భారీ హైప్ నెలకొంది.

## ఓటీటీలోకి కాంట్రవర్సీ మూవీ



ఇటీవల కొన్ని సినిమాలు విడుదలకు ముందే వివాదాల్లో చిక్కుకుంటున్నాయి. సినిమాల్లోని కొన్ని సన్నివేశాలు లేదా సంభాషణల విషయంలో కొన్ని సంస్థలు ఈ చిత్రాలను వ్యతిరేకించడంతో అవి థియేటర్లలో విడుదల కావడం లేదు. అలాగే బోల్డ్ కంటెంట్ కారణంగా కూడా కొన్ని సినిమాలు విడుదల కాలేదు. అయితే, ఈ చిత్రాలు ప్రస్తుతం ఓటీటీలో అందుబాటులో ఉన్నాయి. ప్రేక్షకులు కూడా ఈ చిత్రాలను ఓటీటీలో చూసేందుకు తెగ ఆసక్తి చూపిస్తున్నారు. అలా థియేటర్లలో నిషేధానికి గురై ఓటీటీలో సంచలనం సృష్టించిన సినిమా 'అన్‌ఫ్రీడమ్'. బాలీవుడ్ దర్శకుడు రాజ్ అమిత్ కుమార్ తెరకెక్కించిన ఈ సినిమాలో ఉగ్రవాదం, మత ఛాందసవాదం, స్వలింగ సంపర్కం, ప్రేమ, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి సున్నితమైన అంశాలు ఉన్నాయి. దీంతో 2015లో ఈ చిత్రానికి భారతదేశంలో థియేటర్లలో విడుదలకు ఆమోదం లభించలేదు. 'అన్‌ఫ్రీడమ్' సినిమా కథ వివిధ పాత్రల జీవితాల చుట్టూ తిరుగుతుంది. ఒకవైపు ఇది ఉగ్రవాదం, మత ఛాందసవాదం వంటి సమస్యలను ప్రస్తావిస్తూనే, మరోవైపు తమ సొంత గుర్తింపు, ప్రేమ, తాము కోరుకున్నట్లుగా జీవించే హక్కు కోసం పోరాడుతున్న వ్యక్తుల కథను ఆవిష్కరిస్తుంది.'అన్‌ఫ్రీడమ్' చిత్రాన్ని భారతదేశంలో విడుదల కోసం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ)కి సమర్పించారు. అయితే, చిత్రంలోని కొన్ని సన్నివేశాలు, సున్నితమైన అంశాలపై బోర్డు అభ్యంతరం తెలిపి, పలు మార్పులను సూచించింది. స్వలింగ సంపర్కానికి సంబంధించిన డైలాగులు, శృంగార సన్నివేశాలు, అలాగే ఉగ్రవాదానికి సంబంధించిన కొన్ని సీన్లు, డైలాగులను తొలగించాలని సెన్సార్ బోర్డ్ సూచించింది. అయితే నిర్మాతలు మాత్రం సెన్సార్ బోర్డు సూచించిన మార్పులు చేయడానికి నిరాకరించారు. సన్నివేశాలను లేదా కంటెంట్‌ను మార్చడం వల్ల సినిమా అంతా ఎఫెక్టివ్ గా ఉండదని దర్శక నిర్మాతలు భావించారు. దీని తర్వాత, చిత్ర బృందం సెన్సార్ బోర్డు నిర్ణయానికి వ్యతిరేకంగా అప్పీల్ చేసింది. అయినప్పటికీ, 'అన్‌ఫ్రీడమ్' చిత్రాన్ని భారతదేశంలోని


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com